www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
బుధవారం 16, ఏప్రిల్ 2025 | సంపుటి : 15 | సంచిక : 173 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews | akshithatelugudaily




# గీత దాటొద్దు

పట్నం వీడి పల్లె
బాట పట్టండి
అధిష్టానం
చేతుల్లోనే విస్తరణ
సంక్షేమ పథకాలు...
ప్రజల్లోకి తీసుకెళ్లండి
కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు
సీఎం రేవంత్
దిశానిర్దేశం





రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్న వేళ...ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ రెడ్డి సున్నితంగా హెచ్చరిక చేశారు. ఎవ్వరు కూడా పా÷-టీ లైన్ దాటి మాట్లాడవద్దని అన్నారు. మంత్రివర్గ విస్తరణ అన్నది అదిష్టానం నిర్ణయమని కూడా స్పష్టం చేశారు. శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో జరిగిన కాంగ్రెస్ శాసనభాపక్ష సమావేశంలో సిఎం రేవంత్ మాట్లాడారు.

వివరాలు 2లో..

## నోవాటెల్ హోటల్ లిఫ్ట్‌లో టెక్నికల్ సమస్య

ఓవర్‌లోడ్‌తో కిందకు
దిగిపోయిన లిఫ్ట్
లిఫ్ట్‌లో సిఎం
తదితరులతో ఓవర్‌లోడ్
ప్రమాదం తప్పడంతో
ఊపిరి పీల్చుకున్న సిబ్బంది

మిగతా 2లో

## పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు

- ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని వదిలిపెట్టం
- రజతోత్సవ సభకు రాకుండా బెదిరింపులు
- వేధించే నాయకులు, అధికారులను వదలబోం
- సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు

మిగతా 2లో





## వేసవి దాహార్తి కోసం చలివేంద్రాలు

మంత్రి సీతక్క ఆదేశాలతో
పలు చోట్ల ఏర్పాటు

మిగతా 2లో



## కేసీఆర్ ఆదేశాలతోనే 'కొత్త' పలుకులు

ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో బిఆర్ఎస్ నేతలు
ప్రభుత్వం చేసే మంచి పనులు జీర్ణించుకోలేని గులాబీనేతలు
ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై పొంగులేటి ఆగ్రహం

వివరాలు 2లో..

## ప్రభుత్వాన్ని కూలుస్తామని ఎక్కడా అనలేదు

ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తోందని చెప్పాం
తామంతా కేసీఆర్ ఆత్మలేమనన్న
కొత్త ప్రభాకర్ రెడ్డి





## భూముల అమ్మకంలో బిఆర్ఎస్‌తో పోటీ

మిగతా 4లో



## ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా తెలంగాణ

- ప్రభుత్వ ప్రైవేటు- భాగస్వామ్యంతో ఆర్థిక వ్యవస్థ పురోగతి
- ఇతర నగరాలకన్నా హైదరాబాద్‌లో 56శాతం వృద్ధిరేటు
- సిటిజన్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభోత్సవంలో శ్రీధర్ బాబు

మిగతా 4లో

## నేటి నుంచి జపాన్ పర్యటనకు సిఎం రేవంత్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటన కు బయల్దేర నున్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారుల ప్రతినిధి బృందం సీఎం వెంట వెళ్లనున్నారు. ఏప్రిల్ 16 నుంచి 22 వరకు తెలంగాణ ప్రతినిధుల బృందం జపాన్ లో పర్యటించనుంది. టోక్యో, మౌంట్ ఫుజి, ఓసాకా, హీరోషిమా లో ముఖ్యమంత్రి బృందం పర్యటించనుంది. ఓసాకా వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ పెవిలియన్ ను ప్రారంభిస్తారు.

# నోవాటెల్ హోటల్ లిఫ్ట్‌లో టెక్నికల్ సమస్య

ఓవర్‌లోడ్‌తో కిందకు దిగిపోయిన లిఫ్ట్

లిఫ్ట్‌లో సిఎం తదితరులతో ఓవర్‌లోడ్

ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న సిబ్బంది

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. హైదరాబాద్ నోవాటెల్ హోటల్‌లో రేవంత్ రెడ్డి ఎక్కిన లిఫ్ట్ ఓవర్‌లోడ్ కారణంగా సాంకేతకి సమస్య ఏర్పడింది. ఓవర్ వెయిట్‌తో ఉండాల్సిన ఎత్తు కంటే లిఫ్ట్ లోపలికి దిగిపోయింది. సీఎం ఎక్కిన లిఫ్ట్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో 13 మంది ఎక్కడంతో లిఫ్ట్ మొరాయించింది. ఓవర్ వెయిట్ కారణంగా ఉండాల్సిన ఎత్తు కంటే లోపలికి దిగిపోయింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు, సెక్యూరిటీ– సిబ్బంది లిఫ్ట్‌ను ఓపెన్ చేసి వేరే లిఫ్ట్‌లో సీఎంను కిందకు పంపించారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి సహా అధికారులు, సిబ్బంది ఆందోళన చెందారు. ఏం జరుగుతుందో అర్థంకాక కాసేపు అయోమయానికి గురయ్యారు. అనంతరం పెద్ద ప్రమాదం ఏమీ లేదని తెలుసుకుని లిఫ్ట్ నుంచి బయటకు వచ్చేశారు. అనంతరం మరో లిఫ్ట్‌లో ముఖ్యమంత్రిని అధికారులు తరలించారు. సీఎల్పీ సమావేశం సందర్భం హోటల్ వద్దకు సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్‌లు, కొంతమంది ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి ఆహ్వానం పలికి హోటల్ లోపలికి తీసుకెళ్లారు. అయితే పైఅంతస్తుకు వెళ్లే క్రమంలో 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో రేవంత్ రెడ్డితోపాటు 13 మంది ఎక్కారు. దీంతో లిఫ్ట్ ఉండాల్సిన స్థానం కంటే కిందికి కుంగిపోయింది. వెంటనే అలారం మోగడంతో అధికారులు, హోటల్ సిబ్బంది అప్రమత్తం అయ్యారు. హుటాహుటిన లిఫ్ట్ వద్దకు పరుగులు పెట్టారు. అనంతరం సీఎం సహా అందరినీ లిఫ్ట్ నుంచి బయటకు తీసుకువచ్చారు. అనంతరం మరో లిఫ్ట్‌లో సమావేశం జరుగుతున్న సెకండ్ ఫ్లోర్‌కు తీసుకెళ్లారు. రేవంత్ రెడ్డి ప్రమాదం నుంచి తప్పించుకోవడంతో ఎమ్మెల్యేలు, అధికారులు, హోటల్ సిబ్బంది అంతా ఊపిరి పీల్చుకున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి త్రుటిలో ప్రమాదం తప్పింది.

# వేసవి దాహార్తి కోసం చలివేంద్రాలు

మంత్రి సీతక్క ఆదేశాలతో పలు చోట్ల ఏర్పాటు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

వేసవి దాహాన్ని తీర్చేందుకు పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామాలు, మండల కేంద్రాల్లో భారీ సంఖ్యలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 8,090 చలివేంద్రాలు ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. వేసవి కాలంలో పనుల నిమిత్తం బయటకు వచ్చే ప్రజలకు తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఈ చర్యలు చేపట్టబడ్డాయి. మంత్రి సీతక్క స్పష్టమైన ఆదేశాలతో పీఆర్ఆర్‌డీ అధికారులు గ్రామాల నుంచీ రద్దీ ప్రాంతాల వరకు ప్రతి చోట చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రజలు విరివిగా ఈ సేవలను వినియోగించుకుంటుండగా, మంత్రి సీతక్క విస్తృతంగా చలివేంద్రాల ఏర్పాటు–పై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే, కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందిని అభినందించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా పీఆర్ఆర్‌డీ శాఖ ముందస్తుగా చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలోని 31 జిల్లాల కలెక్టర్లకు ఒక్కో జిల్లాకు రూ. కోటి చొప్పున పీఆర్ఆర్‌డీ సొంత నిధుల నుండి ప్రత్యేక నిధులు కేటాయించబడ్డాయి. ఈ నిధులను అత్యవసర తాగునీటి అవసరాల కోసం ఖర్చు చేయాలని, మిషన్ భగీరథ నుండి నీరు అందని సందర్భాల్లో ప్రజలకు సమస్యలు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో ఫైనాన్స్ శాఖ నుండి ప్రత్యేక నిధుల మంజూరుపై అనుమతులు ఇచ్చినప్పటికీ, వాస్తవంగా నిధుల విడుదల జరగలేదని అధికారులు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో, ప్రస్తుతం పీఆర్ఆర్‌డీ సొంత నిధుల ఆధారంగా తక్షణ అవసరాలను తీర్చేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ వేసవిలో గ్రామీణ ప్రజలకు తాగునీటిలో ఇబ్బందులు లేకుండా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పీఆర్ఆర్‌డీ స్పష్టం చేసింది.

# కేసీఆర్ ఆదేశాలతోనే 'కొత్త' పలుకులు

ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో బిఆర్ఎస్ నేతలు

ప్రభుత్వం చేసే మంచి పనులు జీర్ణించుకోలేని గులాబీనేతలు

ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై పొంగులేటి ఆగ్రహం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ పార్టీకి, ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజలు మద్దతిచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలని పలువురు కోరుతున్నారంటూ భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వారం నుంచే అధికార దాహంతో కూల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీలు, మతాలు, కులాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని పొంగులేటి తెలిపారు. అర్హులైన అందరికీ సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై ఇప్పటికే జీవోను విడుదల చేశామన్నారు. 'భూభారతి' వచ్చాక కొత్త ప్రభాకర్‌రెడ్డి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. గతంలో అక్రమంగా భూములు కొల్లగొట్టారు. వాటిని భూభారతి ద్వారా ప్రభుత్వం తిరిగి తీసుకుంటుంది. అందుకే ఆయన భయాందోళనకు గురవుతున్నారు. కేసీఆర్ సూచన మేరకే ప్రభాకర్‌రెడ్డి ఆ వ్యాఖ్యలు చేశారు. 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవడాన్ని భారాస నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. భూభారతితో పేదల ఆస్తులను తిరిగి పేదలకు పంచుతాం. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూలుస్తామని పగటి కలలు కంటున్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి కేసీఆర్ ఆత్మ. ఈ ప్రభుత్వంపై మొదటి నుంచి కుట్రలు జరుగుతున్నాయి. వెంటనే సీఎం అయిపోవాలని తండ్రి, కుమారుడు చూస్తున్నారని పొంగులేటి వ్యాఖ్యానించారు. భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఖండించారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలనే యత్నాన్ని కుట్రకోణంగా భావిస్తున్నామన్నారు. ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలపై విచారణ జరిపించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరతామని చెప్పారు. కుట్రకోణం ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రభుత్వాన్ని కూలుస్తామని ఎక్కడా అనలేదు

ప్రభుత్వపై వ్యతిరేకత వస్తోందని చెప్పాం

తామంతా కేసీఆర్ ఆత్మలేమనన్న కొత్త ప్రభాకర్ రెడ్డి

సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :

):రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూలుస్తామంటూ తాను ఎక్కడా చెప్పలేదని దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయా వర్గాల వారు తమ దృష్టికి తెచ్చిన అంశాలను తమ కార్యకర్తల సమావేశం లో మాట్లాడుకున్నామని ఆయన వివరించారు. మంగళవారం సిద్దిపేటలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..మీడియాతో మాట్లాడుతూ.. ఏడాదిన్నరగా అన్ని రంగాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని.. దాని ఫలితమే ప్రభుత్వంపై ఈ అసంతృప్తి అని ఆయన అభివర్ణించారు. అయితే తాను బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆత్మనే.. తానే కాదు పార్టీలోని శ్రేణులంతా కేసీఆర్ ఆత్మేనని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లు ఉండాలని తమ పార్టీ అధినేత కేసిఅరే ఆకాంక్షించారన్నారు. ఎందుకంటే.. వారిపై వచ్చే వ్యతిరేకత మరో పదిహేను, ఇరవై ఏళ్ళు వరకు బిఆర్ఎస్ అధికారానికి ఉండడానికి ఎటువంటి ఢోకా ఉండదని తమ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పారని వివరించారు. తమ బాస్ కాంగ్రెస్ పార్టీ నేతలను ఐదేళ్లు పాలించాలని కోరుకుంటే తాము మాత్రం కూలుస్తామని ఎందుకంటామని ఆయన ఎదురు ప్రశ్నించారు. గజ్వేల్ ఇంచార్జ్‌గా తాను ఏడేళ్లు ఉన్నాను.. దీంతో ఆ సమయంలో సీఎం కేసీఆర్ సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు చేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో భూ అక్రమాలపై ఎలాంటి చర్యలకైనా తాను సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ ప్రభుత్వానికి ఆయన సవాల్ విసిరారు. ప్రభుత్వం మీది.. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రి పొంగులేటి సహా, అందరు మంత్రుల అవినీతిని వెలికితీయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మంచి చేస్తే అభినందిస్తాం.. కృతజ్ఞతలు చెబుతాం.. మాకు నిధులు ఇవ్వకుంటే మాత్రం నిలదీస్తామని ప్రభాకర్ రెడ్డి కుండ బద్దలు కొట్టారు. మల్లన్నసాగర్ నిర్మాణానికి త్యాగం చేసింది తమ దుబ్బాక నియోజకవర్గ ప్రజలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

# గీత దాటొద్దు

పట్నం వీడి పల్లె బాట పట్టండి

అధిష్టానం చేతుల్లోనే విస్తరణ

సంక్షేమ పథకాలు... ప్రజల్లోకి తీసుకెళ్లండి

కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్న వేళ...ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ రెడ్డి సున్నితంగా హెచ్చరిక చేశారు. ఎవ్వరు కూడా పా÷–టీ లైన్ దాటి మాట్లాడవద్దని అన్నారు. మంత్రివర్గ విస్తరణ అన్నది అదిష్టానం నిర్ణయమని కూడా స్పష్టం చేశారు. శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో జరిగిన కాంగ్రెస్ శాసనభాపక్ష సమావేశంలో సిఎం రేవంత్ మాట్లాడారు. తనకు మంత్రి పదవి రాకుండా జానా రెడ్డి అడ్డుకుంటున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రచ్చ చేస్తే.. పదేళ్లు పార్టీని కాపాడుకున్న మమ్మల్ని కాదని.. వేరే పార్టీలు తిరిగొచ్చిన వారికి పదవులు ఇస్తారా అని ప్రేమ్‌సాగర్ రావు పరోక్షంగా ప్రభుత్వానికే వార్నింగ్ ఇచ్చారు. ఇలా ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు హెచ్చరికలు చేశారు. మంత్రి పదవులను అధిష్ఠానం చూసుకుంటుందని తెలిపారు. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలను హెచ్చరించారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానందే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని అన్నారు. మీరు మాట్లాడేదంతా రికార్డవుతుందని హెచ్చరించారు.అలాగే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ సోషల్‌మీడియా వాడటం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే.. ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలువురు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారని అన్నారు. వీకెండ్ రాజకీయాలు చేయొద్దని సూచించారు. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. పలువురు ఎమ్మెల్యేలను హెచ్చరించినట్లు తెలుస్తోంది. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. దీనిపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని సీఎం తేల్చి చెప్పారు. మంత్రి పదవులపై ఒకరికి మించి మరొకరు లీకులు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేసిన సీఎం.. ఇష్టం వచ్చినట్లు– మాట్లాడితే మంత్రి పదవులు రావన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు జాగ్రత్తగా పని చేసుకోవాలని సూచించారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై కొందరు ఆశావహులు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఏకంగా హుకుం జారీ చేశారు. మరోవైపు.. మంత్రి పదవి విషయంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇలా మంత్రి వర్గ విస్తరణపై ఆశవహులు బహిరంగంగ మాట్లాతుండటంతోనే తాజాగా జరిగిన సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు ప్రతి గ్రామంలో పర్యటించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. రేపటి నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించాలి. నేను కూడా మే 1 నుంచి జూన్ 2 వరకు ప్రజలతో మమేకమవుతా. ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మి.. బుల్డోజర్లు పంపిస్తున్నారని ప్రధాని మాట్లాడుతున్నారు. భాజపా, భారాస కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయి. పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుంది. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలి. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తెలంగాణ మోడల్‌పై దేశంలో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే భాజపా, భారాస ఒక్కటయ్యాయి. సన్నబియ్యం మన పథకం.. మన పేటెంట్, మన బ్రాండ్. భాజపా పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క,పొంగులేటి, శ్రీధర్ బాబు, పొన్నం, పిసిస చీఫ్ మహేశ్కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు

ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని వదిలిపెట్టం

రజతోత్సవ సభకు రాకుండా బెదిరింపులు

వేధించే నాయకులు, అధికారులను వదలబోం

సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు

కామారెడ్డి, అక్షిత ప్రతినిధి :

ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటాం.. బెదిరింపులకు పాల్పడేవారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేదే లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్న కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్సీ కవిత ఫైర్ అయ్యారు. బాన్సువాడలో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో కవిత పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు– తెలిసింది. కేసులు పెట్టించే పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా ఊరుకునేదే లేదు. కాంగ్రెస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేదే లేదు. వాళ్ల తాతలు, ముత్తాతలు, జేజమ్మలు ఎవరు దిగొచ్చినా కూడా భయపడేవాళ్లెవరూ లేరు ఇక్కడ అని ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు. మాట తప్పడం... మడమ తిప్పడమే కాంగ్రెస్ నైజం. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సంతకాలు పెట్టిన గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి పంచి ఓట్లేయించుకున్నారు. ఇప్పుడు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు– అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీ. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టు–కున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని కవిత విమర్శించారు. ప్రతీ ఇంటి నుంచి ఒకరు రజతోత్సవ సభకు రావాలి. తెలంగాణ గడ్డ మీద అగ్గిపెట్టించి రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. నలిగిపోయిన ఆత్మగౌరవాన్ని రెపరెపలాడించింది బీఆర్ఎస్ పార్టీ. స్వతంత్ర దేశంలో లక్ష్యాన్ని చేరిన ఏకైక పోరాటం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ఉద్యమం మాత్రం. వీరులు మాత్రమే లక్ష్యం చేరే వరకు పోరాటం చేస్తారు... అది కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమైంది. ప్రజాస్వామ్య పంథాను నమ్ముకొని హింసాయుతంగా పోరాటం చేసి తెలంగాణ సాధించాము. త్యాగాలతో తెలంగాణ కోసం కేసీఆర్ మొదటి అడుగు వేశారు. కేంద్ర మంత్రి పదవిని సైతం గడ్డిపోచలా వదిలేసిన ఘనత కేసీఆర్‌ది. ఎవరో భిక్షపెడితేనో,



ఎవరో దయదలచి ఇస్తే తెలంగాణ రాలేదు. కేసీఆర్ త్యాగం, కృషి, పోరాటపటిమ వల్ల తెలంగాణ సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణలో కటిక చీకటి వస్తుంది, నక్సలైట్ల రాజ్యం వస్తుందని అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత వెలుగు జిలుగుల తెలంగాణను తయారు చేసుకున్నాం. కోటి ఎకరాల మాగాణను తయారు చేసుకున్నాం. సాగు నీళ్ల పన్ను మాఫీ చేసిన వ్యక్తి కేసీఆర్. రైతు బంధు, రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను కేసీఆర్ చేపట్టారని వివరించారు. చివరి గింజ వరకు వడ్లు కొని కేసీఆర్ చరిత్ర సృష్టించారని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు– అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం అదే పార్టీ అని కవిత విమర్శించారు. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు.







# బకాయిలు అడిగితే బెదిరింపు

## అరుందతీ ఆసుపత్రి వ్యవస్థాపకుడిపై కేసు నమోదు




**అక్షిత న్యూస్ / పేట్ బషీరాబాద్ :**

అరుందతీ ఆసుపత్రి నుంచి బకాయిలు అడిగితే ప్రాణహాని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆసుపత్రి వ్యవస్థాపకుడిపై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. మేడ్చల్ జిల్లా పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 10వ తేదీన ఈ ఎఫ్‌ఐఆర్ నమోదైంది. ఇది %దీచీూ% 316(2), 318(4) ప్రకారం నమోదు చేయబడిన కేసు కావడం గమనార్హం.

**ఫిర్యాదు వివరాలు**

కోలు యేసు బాబు అనే వ్యాపారవేత్త, మాదాపూర్‌లో ఉన్న విజన్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ అనే సంస్థను నడుపుతున్నారు. 2005 నుంచి హౌస్‌కీపింగ్, మానవపవర్ సేవలు అందిస్తున్న ఈ సంస్థ 2022 ఫిబ్రవరి 25వ తేదీ నుంచి అరుందతీ ఆసుపత్రికి హౌస్‌కీపింగ్ సిబ్బంది మరియు సామాగ్రి సమకూర్చుతూ వచ్చింది. మొత్తం 28 మంది సిబ్బందిని ఆసుపత్రిలో నియమించి, నెలనెలా బిల్లులు సమర్పిస్తున్నప్పటికీ, ఆసుపత్రి నిర్వాహకులు వాటిని పూర్తిగా చెల్లించకుండా తమం తట వారు కోతలు పెట్టారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

**రూ. 19.92 లక్షల బకాయి**

ఇప్పటివరకు రూ. 19,92,339.60 మొత్తం బకాయిలు చెల్లించాల్సి ఉందని, తాము అనేకసారి వ్రాతపూర్వకంగా వినతులు చేసినా స్పందన లేకపోయిందని ఫిర్యాదుదారు తెలిపారు. మధ్యవర్తుల ద్వారా వ్యవస్థాపకుడు మర్రి రాజశేఖర్ రెడ్డి బాకీలు చెల్లిస్తానని హామీ ఇచ్చినా, ఆ తర్వాత మాటతిరిగి, తమకు డబ్బులు ఇవ్వనని, బలవంతంగా అడిగితే ప్రాణాలకు ప్రమాదం ఏర్పడేలా బెదిరింపులు చేశారని ఆరోపించారు.

**కేసు నమోదు – దర్యాప్తు ప్రారంభం**

ఈ ఫిర్యాదు ఆధారంగా పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. సబ్ ఇన్‌స్పెక్టర్ వై. సురేందర్ రెడ్డి దర్యాప్తు చేపట్టగా, ఎఫ్‌ఐఆర్‌ను అదే రోజు ఉదయం 11:30 గంటలకు కోర్టుకు పంపారు. ఫిర్యాదు అందిన సమయం ఉదయం 10:30గంటలు కాగా, ఘటన సమయంలో ఫిర్యాదుదారు నివాసంలోనే ఉన్నారు.

**ఆశలు.. మోసపోయిన నమ్మకం**

ప్రారంభంలో బాకీలు చెల్లిస్తానని నమ్మకంతో మాట ఇచ్చిన ఆసుపత్రి వ్యవస్థాపకుడు అనంతరం తానే బెదిరింపులకు దిగడం దురదృష్టకరమని ఫిర్యాదుదారు అభిప్రాయపడ్డారు. “ఆయనపై మాకు ఉన్న నమ్మకాన్ని దుర్వినియోగం చేశారు. మేము అందించిన సేవలకు కూడా చెల్లింపులు చేయకపోవడం పట్ల న్యాయం కోరుతూ పోలీసులను ఆశ్రయించాం” అని పేర్కొన్నారు , పోలీసుల దర్యాప్తు కొనసాగిస్తున్నారు .

## పార్ట్ టైం అధ్యాపకుల న్యాయమైన డిమాండ్‌లు సాధనకై చలో సెక్రటేరియట్




**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రంలో 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి డిమాండ్ల సాధనకు ఏప్రిల్ 17న చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కాకతీయ విశ్వవిద్యాలయం పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై రాంబాబు తెలియజేశారు. కేయూ అతిథి గృహంలో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో 15 సం వత్సరాలకు పైగా పని చేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకి మినిమం టైమ్స్ స్కేల్ తో ఉద్యోగ భద్రత కల్పించి అధ్యాపక నియామకాలలో ప్రాధాన్యత కల్పించిన తర్వాతనే అధ్యాపక నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. విశ్వవిద్యా లయాలలో అధ్యాపక నియామకాల కోసం ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నెంబర్ 21 లో కూడా మార్పులు చేయటమే కాదు నియామకాలలో పార్ట్ టైం అధ్యా పకుల సర్వీసెస్ ని కూడా పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేసినారు. అధ్యాపక నియామకాలలో ప్రధాన అర్హత అయిన పిజిని పరిగణలోకి తీసుకుంటూ అత్యున్నత విద్యార్హత అయిన పి హెచ్ డి కి ఎక్కువ వెయిటేజ్ కల్పించాలని అభిప్రాయపడినారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేంద్ర నాయక్ మాట్లా డారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ దేవోజి నాయక్ పార్ట్ టైం అధ్యాపకులు డాక్టరేట్లు తిరునహరి శేషు, సురేష్ రమేష్ రాజన్న శ్రీధర్ ప్రభాకర్ భాగ్యమ్మ వినోద శంకర్ కిరణ్ సంజీవ్ విజయ్ కుమార్ జ్యోత్స్న వాణిదేవి ప్రశాంత్ నవీన్ మౌనిక సద్గుణ తదితరులు పాల్గొన్నారు.

## క్షుద్ర పూజల కలకలం

### భయభ్రాంతులకు గురి అవుతున్న కాలనీవాసులు



**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

మేళ్లచేర్వు మండలం రేవురు గ్రామం ఎస్సీ కాలనీలో గుర్తు తెలియని వ్యక్తులు చేస్తున్న క్షుద్ర పూజలు కలకలం రేపాయి. దీంతో గ్రామస్థులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. స్థానికులు, తెలిపిన వివరాల ప్రకారం అమావాస్య వచ్చిందంటే ఇళ్లలో నుంచి బయటికి రావడానికి భయపడుతున్నామని గత కొన్ని సంవత్సరాలు ఇలానే జరుగుతూనే ఉంటుందని కాలనీవాసులు వాపోతున్నారు.ఎస్సీ కాలనీలో ఏప్రిల్ 14 న తెలియని వ్యక్తులు రాత్రి వేళల్లో అరిగల నాగేంద్రమ్మ (54) వితంతురాలు ఇంటి గుమ్మం ముందు రక్తపు మరకలు,నిమ్మకాయలు, కుంకుమ, పసుపు, బూడిద,పినీసులు,పిండితో చేసిన బొమ్మలను పెట్టి వెళ్లారని,ఉదయం లేచిచూసేసరికి తమ ఇంటి గుమ్మాల ముందు క్షుద్ర పూజలు చేసిన వస్తువులు దర్శనమిస్తున్నాయనిగత కొన్ని నెలల క్రితం ఇంటి గుమ్మం ముందు ఇలానే పెట్టారు అని ఆమె వాపోయారు.రాత్రి సమయంలో బయటకు రావలంటే భయపడుతున్నామని కాలనీవాసులు పేర్కొంటున్నారు.అధికారులు స్పందించి గ్రామానికి వచ్చి విచారణ జరిపించాలని కోరారు. కాలనీలో గుప్తనిధులు కోసమా లేక, చేతబడి చేసేందుకు ఈ క్షుద్ర పూజలు చేస్తున్నారా అని కాలనీవాసులు అనుమానాలు వ్యక్తం చేస్తు భయాందోళన చెందుతున్నారు.

## గడ్డం యాదగిరికి దళితరత్న అవార్డు.

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం చిందు కులానికి చెందిన గడ్డం యాదగిరి కి దళిత రత్న అవార్డు దక్కింది. నిన్న హైదరాబాద్ రవీంద్ర భారతి లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలలో భాగంగా దళితుల్లో అట్టడుగు వర్గాలకు అందించిన సేవలను గుర్తించి ఈ అవార్డు ప్రటించినట్లు వారు తెలిపారు. ఈమెరకు నిన్న రవీంద్రభారతిలో ఎస్సీ 57 ఎంబి ఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవార్డు నా యొక్క భాద్యతను మరింత పెంచిం దని ఇకపై దళితుల్లో అత్యంత వెనుకబడ్డ కులాల హక్కులకోసం నిర ంతరం కృషిచేస్తానని తెలిపారు. ఎంబి ఎస్సీ కులాల నాయకులకు, చిందు కళాకారులకు, చిందు కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.




## గంజాయి హాశీష్ ఆయిల్ తో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసిన హన్మకొండ పోలీసులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మంగళవారం హన్మకొం డ ఎస్.ఐ. పరుశురాములు, రెడ్డి కాలనీ ఏరియాలో పెట్రోలింగ్ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు ఒక్క ఆటో, బండితో ఉండి పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నం చేయగా పట్టుకొని విచారించగా వారు కోటగిరి సాయి వినయ్, శ్రీనివాస్ సుధానగర్, హన్మకొండ, ప్రస్తుతం రెడ్డి కాలనీ హన్మకొండ అని ఇతను 2023 సంవత్సరంలో తన స్నేహితుడు వరుణ్ తో ఆంద్ర మారేడుమిల్లి టూర్ కి వెళ్లి గంజాయి తీసుకొని తిరిగి వస్తుండగా డొంకరాయి పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపగా జైల్ లో లావుడియా రవీందర్, ములుగు పరిచయం అయి తాను గంజాయి అమ్ముతుంటానని తన ఫోన్ నెంబర్ పది ఎక్స్ లు ఇచ్చినాడని, అలాగే గణేష్ నిమజ్జనం జరుగుతున్నపుడు గొడవ కాగా హన్మకొండ పోలీస్ స్టేషన్‌లో హత్యాయత్నం కేసు నమోదు కాగా ఖమ్మం సెంట్రల్ జైలుకు పంపగా అప్పుడు జైలులో హరి, కబీర్ సింగ్ అనే పరిచయం అయి వీరు సాయి ఫోన్ నెంబర్ తీసుకున్నారు. అందజ 3 వారాలక్రితం హరి, సాయికి ఫోన్ చేసి, తన దగ్గర గంజాయి నుండి తీసిన ఆశిష్ ఆయిల్ ఉంది దీనిని సిగారెట్స్ కు పూసి త్రాగాలి కిక్కు బాగా ఉంటుంది అని చెప్పినాడు ఇది కిలో 12,50,000 రూపాయలు ఉంటుందని చెప్పి, హరి అన్న రామూర్తి హాశీష్ ఆయిల్ ను వరంగల్ రైల్వే స్టేషన్ లో ఇచ్చి వెళ్ళగా సాయి ఇంట్లో పెట్టినాడు, 10 రోజుల క్రితం లావుడియా రవీందర్, గుగులోత్ హరిసింగ్ రవీందర్ ఆటోలో ఒక్క లాగేజ్ బ్యాగును 12 కిలోల ఎండు గంజాయి తీసుకొని సాయికి ఇవ్వగా ఇంట్లో దాచి పెట్టినాడు. ఇందులో నుండి 2.కిలోల గంజాయి ని కుశాల్, హరీష్, జై సింహ,లకు అమ్మి, మిగతాది సాయి ఇంట్లో దాచి పెట్టినాడు. తర్వాత సాయి రవీందర్ కి ఫోన్ చేసి తన దగ్గర ఉన్న ఆశిష్ ఆయిల్ ఉందని చెప్పి ఎవరికీ ఐన అమ్ముదామని చెప్పగా రవీందర్, గుగులోత్ హరిసింగ్ రవీందర్ ఆటో లో సాయి ఇంటికి రాగా సాయి బైక్ పైన తన దగ్గర ఉన్న గంజాయి లాగేజ్ బ్యాగ్ పెట్టుకొని, ఆశిష్ ఆయిల్ ని స్టీల్ డబ్బా రవీందర్, హరి కి ఇవ్వగా వాళు ్ళ రవీందర్ ఆటో లో ఇక్కడికి వచ్చి హైదరాబాద్ కి ఎలా వెళ్ళాలా అని ఆలోచిస్తుండగా పోలీసు వారు పట్టుకున్నారు అని చెప్పగా వీరిని పోలీస్ స్టేషన్ కు తీసుక వచ్చి పిర్యాదు ఇవ్వగా ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి, అట్టి వ్యక్తుల వద్ద ఉన్న గంజాయిని తీసుకొని ఆ ముగ్గురు వ్యక్తులను ఈ రోజు అరెస్టు చేసి రిమాండ్ పై కోర్టులో హాజరు పరుస్తున్నారని చెప్పారు.






## వరంగల్ తూర్పులో డబుల్ బెడ్రూం ఇండ్లకై జర్నలిస్టుల రిలే నిహారదీక్షలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో గత బారాస ప్రభుత్వం,ఎమ్మెల్యే అట్టహాసంగా తూర్పు జర్నలిస్టులకు మోడల్ ఇండ్లు నేర్పించి ఇస్తున్నామని రాష్ట్రమంతా ప్రకటించి వేధికల మీద ప్రచారం చేసి అప్పటి ప్రెస్ అకాడమీ చైర్మన్,ఐటి మంత్రి కె టి ఆర్ తో భూమి పూజ చేయించి భవనాలు నిర్మించి శంకుస్థాపన చేసిన అనంతరం కూడా లబ్ధిదారులకు అందించడంలో విఫలమయ్యారు. అప్పుడున్న రాజకీయ పరిణామాలు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోకపోవడం వలన లబ్ధిదారులను ఎంపిక చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు ప్రభుత్వాలు ఏవి ఉన్నా జర్నలిస్టులను వాడుకోవడం ప్రభుత్వం పోయాక మళ్ళీ వచ్చిన ప్రభుత్వం అదే తరహా జర్నలిస్టులను వాడుకుంటూ గత ప్రభుత్వాల మాదిరిగానే చేస్తూ ఉండడం అనవాయితిగా మారింది.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడుస్తున్న గత ప్రభుత్వం చేసిన తప్పులనే ఈ ప్రభుత్వం చేస్తోంది,ఇప్పడి లబ్ధి దారులకు ఇండ్లు ఇయ్యక పోవడం వలన శిథిలావస్థకు చేరుతుతున్నాయి.అసాంఘిక కర్యకలాపాలకు అడ్డాగా మారి జూదరులకి,వ్యభిచారులకు ఆశ్రయం ఇస్తూ,తలుపులు,కిటికీలు,కరెంటు వైర్లు,నీటి పైపు లైను,ట్యాంకులు అన్ని ధ్వంసం చేశారు.తూర్పులో శాసనసభ్యులుగా ఉన్న మంత్రి కొండా సురేఖ ఎన్నోసార్లు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పర్యటించినప్పటికీ ఈ ఇండ్లు జర్నలిస్టులకు కాదు అని దారిద్రరేఖకు దిగువనున్న సామాన్యులకు చెందినవని చెబుతుండడం వెనుక కొందరు జర్నలిస్టులపై అనుకూల భావన లేనట్లు కనిపిస్తుంది. అదే నిజమైతే గత ప్రభుత్వంలో భూమి కేటాయింపు నిధుల కేటాయింపు శంకుస్థాపన ప్రారంభోత్సవం ఏ రకంగా చేశారు దీనిని ప్రభుత్వాలు దేనికోసం నిర్మించాయి సదరు పాలకులు గమనించాలి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా వారికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకోవడం సబబేనా అంటూ వరంగల్ తూర్పులో వర్కింగ్ జర్నలిస్టులు నిరాహార దీక్షలు చేపట్టారు మంగళవారంతో రెండవ రోజుకు దీక్షలు చేరాయి దీక్షలకు సంఘీభావంగా వివిధ కమ్యూనిస్టు పార్టీ నేతలు సంఘీభావం తెలిపారు సిపిఐ నాయకులు రవి విద్యార్థి సంఘం నేతలు బిజెపి నేతలు ఎర్రబెల్లి ప్రదీప్ రావు గంటా రవి సిపిఎం నాయకుడు ఎండి బషీర్,డా,హరిరమ దేవి,రాజనాల శ్రీహరి, వివిధ రాజకీయ పార్టీల నేతలు ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు ఉద్యోగ సంఘాలు జర్నలిస్టుల దీక్షలకు మద్దతు పలికి సమస్య శాంతియుతంగా పరిష్కారం కాకపోతే నగర నడిబొడ్డున తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామన్నారు.



## సీకేఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ ఏ ధర్మారెడ్డి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

దేశాయిపేట లోని సికేఎం ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ గా డాక్టర్ ఏ. ధర్మారెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మార్చ్ 31వ తేదీన సికేఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ జి .శశిధర్ రావు పదవి విరమణ పొందడంతో ఆ స్థానంలో కళాశాలలో కెమిస్ట్రీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ధర్మారెడ్డి ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. అనంతరం కళాశాల విద్య కమిషనర్ ఉత్తర్వులు ఆదేశానుసారం తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు సీకేఎం డిగ్రీ కళాశాలకు ఫుల్ అడిషనల్ చార్జ్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించాలని కమిషనర్ ఆఫ్ ఎడ్యుకేషన్ దేవసేన ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది డాక్టర్ ధర్మారెడ్డికి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తనను ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ గా నియమించినందుకు సి సి ఈ ఉన్నతాధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి సి ఈ సూపరిండెంట్ కృష్ణారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ భరత్ చారి, కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ జీ. శశిధర్ రావు, అధ్యాపకులు డాక్టర్ కే ఎల్ వి. వరప్రసాదరావు, కెప్టెన్ డాక్టర్ పి. సతీష్ కుమార్, లైబ్రరియన్ ఎస్ .అనిల్ కుమార్, సూపరిండెంట్ జి .శ్రీనివాస్, గెస్ట్ అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లవేళలా అందుబాటులో ఉంట

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మంగళవారం హనుమకొండ,రాంనగర్ లోని తమ నివాసంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తీర్చడానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసనిచ్చారు. సమస్యలను వింటూ సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారన్నారు. ప్రజలు అవసరార్థులు పలుమార్లు అధికారులు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వీలైనంత త్వరగా పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# ట్రంప్ సుంకాల దూకుడు

**మనం తీసుకునే మేథోపరమైన వైఖరి సరైనది అయితే సరిపోదు. అటువంటి వైఖరి తీసుకోవడానికి సరైన కారణాలు కూడా చూపాలి. ఇప్పుడు ట్రంప్ చాలా దూకుడుగా ఎడా పెడా సుంకాలు విధించడాన్ని దాదాపు ప్రపంచం అంతా ఖండిస్తోంది. ఈ ఖండన సరైనదే అయినా చాలా మంది పొరపాటు కారణాలతో ట్రంప్ విధానాన్ని ఖండిస్తున్నారు. అంతర్జాతీయ వాణిజ్యంపై ఎటువంటి ఆంక్షలూ ఉండకూడదన్న దృక్పథం నుండి ట్రంప్‌ను ఖండిస్తున్నవారు అత్యధికంగా ఉన్నారు. అటువంటి స్వేచ్ఛావాణిజ్య సూత్రానికి విరుద్ధంగా ట్రంప్ చాలా మూర?ంగా, అసహ్యంగా వ్యవహరిస్తు్న్నాడని వారంతా అతడిని తిట్టిపోస్తున్నారు. ఒక విధంగా ట్రంప్ విమర్శకుల్లో చాలా ఎక్కువమంది డేవిడ్ రికార్డో కాలం నుండీ మనకు వారసత్వంగా అందించిన స్వేచ్ఛా వాణిజ్య సిద్ధాంతాన్ని వంటపట్టించుకుని ఆ ప్రాతిపదికన ట్రంప్‌ను విమర్శిస్తున్నారు.**




ఈ వాదన మాత్రం పూర్తిగా తప్పు. స్వేచ్ఛా వాణిజ్య సిద్ధాంతం 'సే' ప్రతిపాదించిన సూత్రం మీద ఆధారపడి రూపొందింది. ఆ సూత్రం ప్రకారం పెట్టుబడిదారీ వ్యవస్థలో ఎప్పుడూ డిమాండ్‌కి కొరత ఉండదు. అంటే ఎంత విలువగల సరుకు మార్కెట్లోకి వస్తుందో అంత కొనుగోలు శక్తి, సరుకుల అవసరం వినియోగదారుల వద్ద ఉంటాయి అని ఆ సూత్రం చెప్తుంది. ఇది బొత్తిగా అర్థం లేని సూత్రం అని చెప్పడానికి పెద్ద వివరణ ఏమీ అవసరం లేదు. పెట్టుబడిదారీ మార్కెట్‌లో మొత్తంగా చూసుకున్నప్పుడు సరుకుల సరఫరా కన్నా వాటి వినిమయం ఎప్పుడూ తక్కువగానే ఉంటుంది. అందుకే పెట్టుబడిదారుల నడుమ తీవ్రమైన పోటీ నెలకొని వుంటుంది. స్వేచ్ఛా వ్యాపారం గాని, సుంకాల విధింపు ద్వారా దానిని నియంత్రించడం కాని మార్కెట్‌లో ఎక్కువ భాగం కొన్ని దేశాలు మాత్రం చేజిక్కించుకోడానికే అమలౌతాయి. కొన్ని దేశాలకు ఎక్కువ మార్కెట్ వాటా దక్కడం అంటే మరికొన్ని దేశాలకు దక్కవలసిన వాటా దక్కకుండా పోవడం అన్నమాట. స్వేచ్ఛా వ్యాపారం అనేది అన్ని దేశాలకూ ఒకే మోతాదులో లాభదాయకంగా ఉండదు. తన దేశానికి ఇబ్బందిగా ఉన్నప్పుడు స్వేచ్ఛా వ్యాపార సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడంటూ ట్రంప్‌ను విమర్శించడం అంటే తప్పుడు కారణాల ప్రాతిపదికన విమర్శించడమే అవుతుంది. అభ్యుదయకర స్వభావంగల కొందరు మేథావులు ట్రంప్ విధానాన్ని వేరే కారణాలను చూపి విమర్శిస్తున్నారు. ఒకపక్క మూడవ ప్రపంచ దేశాలన్నీ స్వేచ్ఛా వాణిజ్యాన్ని అనుసరించేలా ఒత్తిడి చేస్తూ మరోపక్క బలమైన పెట్టుబడిదారీ దేశంగా ఉన్న అమెరికా తన వరకూ మాత్రం అధిక సుంకాలను విధించడం అనేది ఒక సామ్రాజ్యవాద ఆధిపత్య లక్షణం అని వారు విమర్శిస్తున్నారు. ఇలా అమెరికా విధించే అధిక సుంకాల వలన మూడవ ప్రపంచ దేశాల నుండి అమెరికాకు ఎగుమతులు తగ్గిపోతాయని, అప్పుడు ఆ దేశాలలో నిరుద్యోగం పెరుగుతుందని, అమెరికాలో నిరుద్యోగాన్ని తగ్గించడం కోసం మూడవ ప్రపంచ దేశాలకు ఆ నిరుద్యోగాన్ని ట్రంప్ ఎగుమతి చేస్తున్నాడని వారు విమర్శిస్తున్నారు. తక్షణ పరిస్థితుల్లో ఈ వాదన వర్తించేదే అయినా ఇది సామ్రాజ్యవాదపు ప్రధాన ధోరణిని సూచించడం లేదు. వలస విధానం చివరి దశలో వలస దేశాల మీద స్వేచ్ఛా వాణిజ్య విధానాన్ని సామ్రాజ్యవాదులు రుద్దారు. అయితే అప్పుడు ప్రధాన సామ్రాజ్యవాద దేశంగా ఉన్న బ్రిటన్ కూడా స్వేచ్ఛా వాణిజ్య విధానాన్ని అమలు చేసింది. ఇండియా, చైనా వంటి దేశాలలోకి తన పారిశ్రామిక ఉత్పత్తులను విరజిమ్మింది. దానివలన ఇండియాలో, చైనాలో ఉన్న చేతివృత్తులు, చిన్న ఉత్పత్తిదారులు చితికిపోయారు. మొదటి ప్రపంచ యుద్ధానికి, రెండో ప్రపంచ యుద్ధానికి మధ్య కాలంలో మహా మాంద్యం తలెత్తిన నేపథ్యంలో లాటిన్ అమెరికా దేశాల్లో ఒక కొత్త రాజకీయ వెల్లువ పెల్లుబికింది. అక్కడి దేశాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అవన్నీ తమ దేశాలను విదేశీ సరుకుల తాకిడి నుండి రక్షించుకోడానికి విదేశీ సరుకుల మీద అధిక సుంకాలను విధించి తమ తమ దేశాలలో పరిశ్రమలు బలపడడానికి తోడ్పడ్డాయి. అయిష్టంగానైనా, భారతదేశంలో కూడా అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం విదేశీ సరుకుల దిగుమతులపై అదనపు సుంకాలను విధించింది. దేశంలో అప్పుడప్పుడే తలెత్తుతున్న పరిశ్రమలకు రక్షణ కావాలన్న వాదనను చూపించి ఆ అదనపు సుంకాలను విధించింది. ఆ క్రమంలో దేశీయంగా పెట్టుబడిదారీ వర్గం కొంత నిలదొక్కుకోడానికి అవకాశం వచ్చింది. అందుచేత సామ్రాజ్యవాదం అన్ని సందర్భాలలోనూ తయ దేశీయ మార్కెట్‌ను రక్షించుకోవడమే ప్రధానంగా ఎంచుకుందని చెప్పలేం. అలాగే వలస దేశాలపై, లేదా మూడవ ప్రపంచ దేశాలపై స్వేచ్ఛా వాణిజ్య విధానాన్ని అన్ని కాలాల్లోనూ బలవంతంగా రుద్దిందని కూడా చెప్పలేం. సామ్రాజ్యవాదం అనుసరించిన వాణిజ్య విధానం ఆ యా కాలాల్లోని నిర్దిష్ట పరిస్థితులను బట్టి ఉండేది. ఇటీవల కాలంలో మూడవ ప్రపంచ దేశాల్లో తమ ఫ్యాక్టరీలను పెట్టడానికి బహుళజాతి కంపెనీలు సుముఖత చూపించాయి. దానికి కారణం ఇక్కడ ఉన్న చౌక కార్మిక శక్తిని కొల్లగొట్టి తమ లాభాలను బాగా పెంచుకోవాలన్న వాళ్ళ లక్ష్యమే. దాని వలన మూడవ ప్రపంచ దేశాల్లో అదనంగా ఉపాధి కల్పన జరిగిందే తప్ప సంపన్న దేశాల నుండి నిరుద్యోగం ఇక్కడికేమీ ఎగుమతి కాలేదు కదా? ఈ కాలంలో స్వేచ్ఛా వాణిజ్యం అమలులో ఉంది. స్వేచ్ఛా వాణిజ్యం అమలైతే మన దేశానికి పెట్టుబడులు వస్తాయని, దాని వలన అదనంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రచారం చేయడం ద్వారా ఇండియా వంటి దేశాలలో నయా ఉదారవాద విధానాలను ఆమోదింపజేశారు. ఇప్పుడు ట్రంప్ స్వేచ్ఛా వాణిజ్యానికి అడ్డుకట్ట వేయడానికి పూనుకున్నాడు. ట్రంప్ ఇప్పుడు చేపడుతున్న రక్షణాత్మక చర్యలు మూడవ ప్రపంచ దేశాల నుండి, ముఖ్యంగా చైనా నుండి ఉపాధి అవకాశాలను తన దేశానికి లాక్కుందామన్న లక్ష్యంతో మాత్రమే చేపడుతున్నవి కావు. ఇప్పుడు చైనాతో అమెరికా వాణిజ్య లోటు చాలా హెచ్చు స్థాయిలో ఉంది. దాని వలన అమెరికా ప్రపంచంలోకెల్లా అత్యధిక రుణగ్రస్త దేశంగా నిలిచింది. ఇప్పుడు చైనా నుండి దిగుమతులను అధిక సుంకాల ద్వారా నిరోధిస్తే దాని ఫలితంగా వాణిజ్య లోటు తగ్గుతుందని ట్రంప్ ఆశ పడుతున్నాడు. అయితే ఇక్కడ ఒక వైరుధ్యాన్ని సాధారణంగా పట్టించుకోవడం లేదు. సామ్రాజ్యవాద దేశాల కూటమికి నాయకత్వ స్థానంలో ఉండే దేశం సాధారణంగా తక్కిన దేశాలతో వాణిజ్య లోటును కొనసాగించడం పరిపాటి. ఆ యా దేశాల ఆకాంక్షలను సర్దుబాటు చేయడానికి వాటి నుండి అధికంగా దిగుమతులను అనుమతించడం, దాని వలన తన వాణిజ్య లోటు పెరగడం జరుగుతుంది. మొదటి ప్రపంచ యుద్ధానికి పూర్వ కాలంలో సామ్రాజ్యవాద శిబిరానికి నాయకత్వ స్థానంలో బ్రిటన్ ఉండేది. అప్పుడు తక్కిన యూరోపియన్ దేశాలతోను, అమెరికాతోను బ్రిటన్‌కు వాణిజ్య లోటు నిరంతరం కొనసాగేది.

## భూముల అమ్మకంలో బిఆర్ఎస్‌తో పోటీ

### అప్పులు, భూముల అమ్మకంతో నడుస్తున్న ప్రభుత్వం

### పార్టీ జాతీయ అధ్యక్షుడి రేసులో లేను

### తెలంగాణలోనూ ఎన్‌డిఎ కూటమి ఏర్పాటు

### మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో భూములు, మద్యం విక్రయాలు, అప్పులతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. భూముల అమ్మకంలో భారాసతో కాంగ్రెస్ పోటీ–పడుతోందన్నారు. హెచ్‌సీయూ అంశంలో తనపై కేసు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధమని తెలిపారు. అర్ధరాత్రి ఫ్లడ్ లైట్లు పెట్టి చెట్లను నరికిన ప్రభుత్వాలను చూశామా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. భాజపా రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు తొందరేమీ లేదని కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికకు మరో వారం రోజుల సమయం పట్టే అవకాశముందని తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి ప్రతిపాదనల్లో తన పేరు లేదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తమిళనాడులో ఎన్డీఏను పునరుద్ధరించామని.. తెలంగాణలోనూ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ తమ పార్టీ నేత అని.. ఆయన అంశంపై అంతర్గతంగా చర్చించుకుంటామని తెలిపారు. మీడియాతో జరిగిన చిట్‌చాట్ సందర్భంగా పలు కీలక అంశాలపై స్పందించారు. తనను జాతీయ అధ్యక్షుడిగా నియమించనున్నట్టు వస్తున్న ప్రచారాలను ఖండిస్తూ.. ఇప్పటి వరకు దక్షిణాదిలో కేవలం రెండు రాష్ట్రాలకే అధ్యక్షుల నియామకం జరిగిందని, నన్ను జాతీయ అధ్యక్షుడిగా చేయాలన్న ప్రతిపాదన ఎక్కడా లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశం ప్రస్తుతం పార్టీలో కానీ, కేంద్ర ప్రభుత్వంలో కానీ చర్చలో లేదని తెలిపారు. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలను అనుసరించి భవిష్యత్తులో బీజేపీ తగిన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో భూముల అమ్మకం ద్వారా ప్రభుత్వాన్ని నడపాలనే పద్ధతికి తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. భూములు అమ్మడం, అప్పులు చేయడం, మద్యం అమ్మకాలు... ఇవే ఆదాయం సమకూర్చే మార్గాలుగా ఈ ప్రభుత్వం భావిస్తోంది అంటూ ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే పని చేసింది.. ఇప్పుడు కాంగ్రెస్ అదే మార్గాన్ని అనుసరిస్తోందని విమర్శించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని చెట్ల కొట్టడంపై ప్రభుత్వాన్ని నిలదీశారు. ఒక్క చెట్టును కొట్టాలన్నా అనుమతి అవసరం. కానీ, ప్రభుత్వం చట్టాలను ఉల్లంఘిస్తూ హెచ్‌సీయు భూముల్లో చెట్లను కూల్చుతోందని విమర్శించారు. అటవీ ప్రాంతంలో జంతువులు ఉన్నాయని, తాను ట్విట్టర్‌లో పెట్టిన పోస్ట్‌కు కట్టు–బడి ఉన్నానని స్పష్టం చేశారు. అక్కడ జంతువులు ఉంది అవాస్తవమా అంటూ ప్రశ్నించారు. అలాగే, ఈ భూముల వెనుక మా ఎంపీ ఉంటే ఆ పేరును బయటపెట్టండని, ఎవరు అయినా తప్పు చేస్తే శిక్ష పడాల్సిందే అంటూ ఘాటుగా వ్యాఖ్యా నించారు. యూనివర్సిటీ–అధికారులు కూడా ఈ భూములు హెచ్‌సీయువే అని స్పష్టంగా చెబుతున్నారని గుర్తు చేశారు. అలాగే హైదారాబాద్ లో ఉన్న పలు బిల్డింగ్ ల్లో ఎ÷–లాట్ లు ఖాళీగా ఉన్నాయి.. వాటిని కొనేందుకు ఎవరు రావడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేము పోరాడడం లేదు.. అక్కడ గ్రీనరీ అలానే ఉండాలని మా పోరాటమని అన్నారు. ఐఈ÷ఖ లో జంతువులు ఉన్న మాట వాస్తవం.. నా మీద కేసు పెట్టిన ఎదుర్కోవడానికి నేను సిద్ధం, ఎప్పుడు ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోతుందని అన్నారు. వేరే రాష్ట్రం వ్యాపారస్తులు ఇక్కడ ప్రభుత్వాన్ని కూల్చుతారు వారికేమి పని.. వక్ఫ్ చట్టం పై ఆందోళన చేయడం అంటే భూ బకాసురులకు వత్తాసు పలికినట్టే అని వ్యాఖ్యానించారు. ఎంఐఎం కబ్జా దారులను పోగేసి ఆందోళన చేస్తుందని, కాకపోతే పేద ముస్లిములకు మాత్రమే ఆందోళన చేసే హక్కు వాళ్లకు ఉందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం వల్ల ఏమీ నష్టమో చెప్పాలని.. తెలిపారు.

# ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా తెలంగాణ

### ప్రభుత్వ ప్రైవేటు–భాగస్వామ్యంతో ఆర్థిక వ్యవస్థ పురోగతి

### ఇతర నగరాలకన్నా హైదరాబాద్‌లో 56శాతం వృద్దిరేటు

### సిటిజన్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభోత్సవంలో శ్రీధర్ బాబు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇక్కడ కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ బాగా పెరిగిందని చెప్పారు. అమెరికాకు చెందిన సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో సిటిజన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌ను మంత్రి ప్రారంభించిన సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడారు. దిల్లీ, చెన్నైలాంటి మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో 56 శాతం వృద్ధి రేటు ఉంది. ఈ క్రమంలో తెలంగాణ దేశంలో 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదిగేందుంకు చేస్తున్న ప్రయత్నానికి దోహదపడుతుందని మంత్రి అన్నారు. ప్రస్తుతం బలమైన ప్రభుత్వ ప్రైవేటు–భాగస్వామ్యంతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వేగంగా ముందుకు సాగుతోందని ఆయన వెల్లడించారు. గతేడాది రిటైల్ రంగంలో 1.8 మిలియన్ చదరపు అడుగుల స్పేస్‌ను సంస్థలు లీజుకు తీసుకున్నాయి. ఆమ్జెన్, గ్లోబల్ లాజిక్, ఎలీ లిల్లీ, మారియట్, సిగ్నాలాంటి అంతర్జాతీయ సంస్థలు నగరానికి వచ్చాయి. ఏడాది వ్యవధిలో 70కి పైగా గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌లు ఏర్పాటయ్యాయి. 2030 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటా ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటు–ంది. పెట్టు–బడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని శ్రీధర్‌బాబు అన్నారు. అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ సేవల దిగ్గజం సిటిజన్ ఫైనాన్షియల్ గ్రూప్ తాజాగా హైదరాబాదులో టెక్ కంపెనీ కాగ్నిజెంట్ తో జతకట్టి తన గ్లోబల్ కెపాసిటీ సెంటర్ ఏర్పాటు చేసింది. ఇది హైదరాబాదులోని కాగ్నిజెంట్ క్యాంపస్ లోపలే ఉంటుందని కంపెనీ పేర్కొంది. వాస్తవానికి ఇదొక ఇన్నోవేషన్ హబ్ మాదిరిగా వర్క్ చేస్తుందని కంపెనీ వెల్లడించింది. ఈ జీసీసీ ఏర్పాటు– ద్వారా మార్చి 2026 నాటికి కొత్తగా 1000 హై వ్యాల్యూ కలిగిన ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని వెల్లడించాయి. ఈ సెంటర్ బ్యాంకింగ్ సంస్థలకు రానున్న కాలంలో థర్డ్ పార్టీ సంస్థలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని జీసీసీ పేర్కొంది. హైదరాబాద్‌లో దాదాపు 57,000 మంది సిబ్బందిని కలిగి ఉన్న కాగ్నిజెంట్, దాని ప్లాట్‌ఫారమ్‌లైన న్యూరో, ఎ÷–లోసోర్స్‌లను ఉపయోగించి సిటిజన్స్ జీసీసీకి అదనపు శక్తిని ఇవ్వనుంది. అలాగే క్లౌడ్, డేటా, సైబర్ సెక్యూరిటీ–, ఇంటెలిజెంట్ ఆటోమేషన్ రంగాల్లో భవిష్యత్తు అవసరాలకు తగిన ఉత్పత్తులను కంపెనీ అందించనుంది. అమెరికా చెందిన సిటిజన్స్ సంస్థ, కాగ్నిజెంట్ చేతులు కలపటంపై తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ రంగంలో ఆవిష్కరణలకు ప్రపంచ ప్రధాన కార్యాలయంగా మారిందని కాగ్నిజెంట్ ప్రతినిధి నాగేశ్వర్ చెరుకుపల్లి అన్నారు. పైగా అనేక జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ డెస్టినేషన్ గా మారింది. ప్రస్తుతం హైదరాబాదులో అత్యుత్తమ టాలెంట్ పూల్ అందుబాటులో ఉండటమే ప్రపంచ దేశాలకు చెందిన దిగ్గజ కంపెనీలను ఆకట్టుకోవటానికి కారణంగా నిపుణులు చెబుతున్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# చెన్నై, సన్ రైజర్స్ జట్లలో మార్పులు

అక్షిత ప్రతినిధి :

చెన్నై సూపర్ కింగ్స్ రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ స్థానంలో ముంబైకి చెందిన ఆయుష్ మాత్రేను జట్టులోకి తీసుకుంది. రాజస్థాన్ రాయల్స్ తో మ్యాచ్ సందర్భంగా కుడి మోచేయికి గాయం అయింది. ఆ తర్వాత రెండు మ్యాచ్ లు ఆడిన రుతురాజ్.. చిన్నపాటి ఫ్రాక్చర్ మోచేయిలో ఉందని తేలడంతో ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. దీంతో కోల్ కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్ నుంచి ఎంఎస్ ధోనీ కెప్టెన్ గా బాధ్యతలు చేపట్టాడు. ఈ మ్యాచ్ లో ఘోర పరాజయం పాలైన చెన్నై.. ఆ తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన మ్యాచ్ లో అద్భుత విజయం సాధించింది. దీంతో వరుసగా ఐదు మ్యాచ్ ల్లో ఎదురైన పరజాయాల పరంపరకు అడ్డుకట్ట వేసింది. మాత్రేను రూ.30 లక్షలకు సీఎస్కే కొనుగోలు చేసింది. దేశవాళీల్లో 9 ఫస్ట్ క్లాస్ గేమ్ లు , 7 లిస్ట్ ఏ గేమ్ లను ముంబై ఆడాడు. ఓవరాల్ గా 962 పరుగులు సాధించాడు. రోహిత్ శర్మకు బిగ్ ఫ్యాన్ అయిన మాత్రే.. ఇక నుంచి ధోనీ కెప్టెన్సీ లో ఆడనున్నాడు. చెన్నై తర్వాతి మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ తో ఈనెల 20న ముంబైలో ఆడుతుంది. సన్ రైజర్స్ హైదరాబాద్ కూడా తన జట్టులో ఒక మార్పు చేసింది. గాయం కారణంగా ఆడమ్ జంపా ఈ టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. ఈ సీజన్ లో కేవలం రెండు మ్యాచ్ లు ఆడి, అంతంతమాత్రంగానే రాణించాడు. జీషాన్ అన్సారీ స్పిన్నర్ గా రాణించడంతో జంపా దాదాపుగా పెవిలియన్ కే పరిమితమయ్యాడు. అతని స్థానంలో స్మరణ్ రవిచంద్రన్ ను ఎస్ఆర్ హెచ్ జట్టులోకి తీసుకుంది. తనను రూ.30 లక్షలతో ఒప్పందం చేసుకుంది. ఈ సీజన్ మొత్తానికి తను సన్ తో ఆడనున్నాడు. కర్ణాటకకు చెందిన స్మరణ్ రవిచంద్రన్.. దేశవాళీల్లో 7 ఫస్ట్ క్లాస్ గేమ్ లు, 10 లిస్ట్ ఏ మ్యాచ్ లు ఆడి 1100కు పైగా పరుగులు సాధించాడు. ఓవరాల్ గా స్పిన్నర్ స్థానంలో బ్యాటర్ ను ఎస్ఆర్ హెచ్ జట్టులోకి తీసుకున్నట్లయింది. ఇప్పటికే ఫియర్లెస్ బ్యాటింగ్ పవర్ తో నిండిన ఆరెంజ్ ఆర్మీలో స్మరణ్ కు అవకాశం దక్కడం కాస్త కష్టమేనని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇక ఈ సీజన్ లో ఎస్ఆర్ హెచ్ ఆరు మ్యాచ్ లు ఆడి రెండింటిలో మాత్రమే ఓడిపోయింది. ఇక నాలుగు మ్యాచ్ ల్లో పరాజయం పాలైంది. తన తర్వాతి మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ తో ముంబైలో గురువారం ఆడనుంది.




# 11ఏళ్ల రికార్డ్ బ్రేక్ చేసిన ధోనీ



అక్షిత ప్రతినిధి :

2025 ఐపీఎల్?లో చెన్నై సూపర్ కింగ్స్ మళ్లీ విజయం రుచి చూసింది. వరుసగా ఐదు ఓటముల తర్వాత, సోమవారం లఖ్?నవూ సూపర్ జెయింట్స్‌పైతో జరిగిన మ్యాచ్?లో చెన్నై నెగ్గింది. లఖ్?నవూ నిర్దేశించిన 167 పరుగుల టార్గెట్?ను చెన్నై 19.3 ఓవర్లలోనే 5వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ క్రమంలోనే సీఎస్కే కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఖాతాలో అరుదైన రికార్డు చేరింది. ఈ మ్యాచ్?లో 7వ స్థానంలో బ్యాటింగ్?కు దిగి ధనాధన్ ఇన్నింగ్స్?తో వింటేజ్ ధోనీని గుర్తుచేశాడు. 11 బంతుల్లోనే 26 పరుగులు (4 ఫోర్లు, 1 సిక్స్) తో ఔరా అనిపించాడు. అలా చెన్నై విజయంలో ధోనీ కీలక పాత్ర పోషించిన ధోనీకి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ లభించింది. ఈ క్రమంలోనే మహీ ఐపీఎల్‌లో 11 ఏళ్ల రికార్డును తిరగరాశాడు. ఐపీఎల్ చరిత్రలో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు గెలుచుకున్న అతిపెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. సోమవారం మ్యాచ్? నాటికి ధోనీ వయసు 43 సంవత్సరాల 280 రోజులు. ఈ క్రమంలోనే మాజీ ప్లేయర్ ప్రవీణ్ తాంబే రికార్డును బ్రేక్ చేశాడు. అతడు 2014 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ, కోల్‌కతా నైట్‌రైడర్స్?పై మ్యాచ్?లో 42 సంవత్సరాల 208 రోజుల్లో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ గెలుచుకున్నాడు.కాగా, ఐపీఎల్?లో ధోనికి ఇది 18వ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు. 2175 రోజుల తర్వాత ధోనీ ఈ అవార్డు అందుకున్నునాడు. చివరిసారిగా ధోనీ 2019లో దిల్లీ క్యాపిటల్స్?తో మ్యాచ్?లో ఈ అవార్డు గెలుచుకున్నాడు.

# భారత్- బంగ్లాదేశ్ మధ్య వన్డే సిరీస్

## షెడ్యూల్ ప్రకటించిన బీసీసీఐ

టీమ్ఇండియా ప్లేయర్లంతా ప్రస్తుతం ఐపీఎల్?లో బిజీగా ఉన్నారు. మరో నెల రోజుల పాటు ఫ్రాంచైజీ లీగ్?లోనే మన ఆటగాళ్లు ఉర్రూతలూగించనున్నారు. అయితే ఈ టోర్నమెంట్ తర్వాత భారత్ ఆయా దేశాలతో మూడు ఫార్మాట్ల క్రికెట్ ఆడాల్సి ఉంది. ఇందులో భాగంగానే ఆగస్టులో బంగ్లాదేశ్?లో పర్యటించనుంది. ఈ టూర్?లో వైట్ బాల్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ తాజాగా ఈ పర్యటన షెడ్యూల్ ప్రకటించింది. ఈ పర్యటనలో ఆతిథ్య బంగ్లాదేశ్?తో టీమ్ఇండియా వన్డే, టీ20 సిరీస్?ల్లో ఆడనుంది. కాగా, ఇరు దేశాల మధ్య సిరీస్ ఆగస్టు 17న ప్రారంభమై 31న ముగియనుంది. ఇందులో మూడు వన్డేలు, మూడు మ్యాచ్?ల టీ20 సిరీస్?లో భారత్ పోటీపడనుంది. అయితే ఇంగ్లాండ్ పర్యటన తర్వాత ఈ సిరీస్?లకు జట్లను ప్రకటించే అవకాశం ఉంది. అయితే ఐపీఎల్ ముగిసిన వెంటనే భారత్ జట్టు ఇంగ్లాండ్? పయనమవ్వనుంది. జూన్?లో ప్రారంభం కానున్న ఈ పర్యటనలో భారత్ 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ ఆగస్టు 4న ముగుస్తుంది. ఈ సిరీస్ తర్వాత టీమ్ఇండియా బంగ్లాదేశ్?లో పర్యటించనుంది. ఇదే ఏడాది అక్టోబర్?, నవంబర్, డిసెంబర్?లో టీమ్ఇండియా వరుసగా వెస్టిండీస్, సౌతాఫ్రికా జట్లతో మూడు ఫార్మట్ల సిరీస్?లో తలపడనుంది.

భారత్- బంగ్లాదేశ్ వన్డే షెడ్యూల్

తొలి వన్డే - ఆగస్టు 17 (మీర్పూర్)
రెండో వన్డే - ఆగస్టు 20 (మీర్పూర్)
మూడో వన్డే - ఆగస్టు 23 (చిట్టగాంగ్)

భారత్- బంగ్లాదేశ్ టీ20 షెడ్యూల్

తొలి టీ20 మ్యాచ్ - ఆగస్టు 26 (చిట్టగాంగ్)
రెండో టీ20 మ్యాచ్ - 29 ఆగస్టు (మీర్పూర్)
మూడో టీ20 మ్యాచ్ - ఆగస్టు 31 (మీర్పూర్)

భారత్- ఇంగ్లాండ్ టెస్టు షెడ్యూల్

తొలి టెస్టు- జూన్ 20 నుంచి 24 వరకు
రెండో టెస్టు- జులై 02 నుంచి -06 వరకు
మూడో టెస్టు- జులై 10 నుంచి- 14 వరకు
నాలుగో టెస్టు- జులై 23 నుంచి- 27 వరకు
ఐదో టెస్టు- జులై 31 నుంచి- ఆగస్టు 04 వరకు

# డీజిల్‌కు తగ్గిన డిమాండ్.. మందగించిన దేశ ఆర్థికం?

## నాలుగేండ్ల కనిష్ఠానికి వినియోగపు వృద్ధి

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరం (2024-25)లో దేశీయంగా డీజిల్‌కు డిమాండ్ పెద్ద గా పెరిగిన దాఖలాలు లేవు. దేశ ఆర్థిక కార్యకలాపాల అంచనా సూచికల్లో ఒకటిగా ఉన్న డీజిల్ వినియోగం వృద్ధి.. ఏకంగా నాలుగేండ్ల కనిష్ఠానికి క్షీణించడం గమనార్హం. 2020-21 తర్వాత గడిచిన ఏడాది కాలమే డీజిల్ వినియోగం కేవలం 2 శాతం పెరిగి 91.4 మిలియన్ టన్నులకు పరిమితమైనట్టు కేంద్ర చమురు మంత్రిత్వ శాఖకు చెందిన పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలసిస్ సెల్ (పీపీఏసీ) తాజాగా తెలియజేసింది. ఇది 2023-24తో పోల్చితే 4.3 శాతం, 2022-23తో చూస్తే 12.1 శాతం తక్కువ కావడం మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నదిప్పుడు.

## ఇదీ సంగతి..

దేశీయంగా చమురు వినియోగంలో డీజిల్ వాటా దాదాపు 40 శాతం. భారీ ట్రక్కులు, లారీలు.. పెద్ద పెద్ద యంత్రాలు నడిచేది ఇప్పటికీ డీజిల్‌తోనే. దీంతో డీజిల్ వినియోగంలో స్వల్ప పెరుగుదల.. దేశంలో దిగజారుతున్న తయారీ, పడిపోతున్న రవాణా కార్యకలాపాలకు నిదర్శనంగా నిలుస్తున్నదని మెజారిటీ మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. నిజానికి విద్యుత్తు ఆధారిత వాహనాల (ఈవీ) వినియోగం భారత్‌లో ఏటేటా పెరుగుతూపోతున్నది. కానీ ఈవీలు ఎక్కువగా ద్విచక్ర వాహనాలు, కార్ల విభాగానికే పరిమితమవుతున్నాయి. దీనికి తగ్గట్టు ఇప్పటికీ దేశంలో వస్తూత్పత్తులు, ఇతరత్రా రవాణాకు చిన్నవైనా.. పెద్దవైనా నాలుగింటా మూడొంతులు ఇంకా డీజిల్ ఆధారిత వాహనాలనే వాడుతున్నామని పరిశ్రమ వర్గాలు సైతం చెప్తున్నాయి. సాధారణంగా పెరుగుతున్న జనాభా, దానికి అనుగుణంగా విస్తరిస్తున్న మార్కెట్ అవసరాల దృష్ట్యా డీజిల్ వాడకం కూడా పెరగాలి. అయితే ఇందుకు భిన్నంగా వాస్తవ గణాంకాలుండటం.. దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనానికి సంకేతాలేనన్న అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి.

## తగ్గిన నాఫ్తా డిమాండ్

పరిశ్రమల్లో వాడే నాఫ్తా వినియోగం కూడా గత ఆర్థిక సంవత్సరం అంతకుముందుతో పోల్చితే 4.8 దిగజారి 13.15 మిలియన్ టన్నులుగానే ఉన్నట్టు తాజా గణాంకాల్లో తేలింది. ఫ్యూయెల్ ఆయిల్ వాడకం సైతం దాదాపు 1 శాతం క్షీణించి 6.45 మిలియన్ టన్నులుగానే ఉన్నది. అలాగే రోడ్ల నిర్మాణంలో వాడే బిటుమెన్ వినియోగం 5.4 శాతం తగ్గి 8.33 మిలియన్ టన్నులుగా ఉన్నది. అయితే గత ఆర్థిక సంవత్సరం దేశీయంగా పెట్రోల్ వాడకం 7.5 శాతం పెరిగి 40 మిలియన్ టన్నులను తాకింది. ఎల్పీజీ డిమాండ్ కూడా 5.6 శాతం ఎగిసి 31.32 మిలియన్ టన్నులకు చేరింది. విమానాల్లో జెట్ ఇంధన వాడకం 9 శాతం ఎగబాకి 9 మిలియన్ టన్నులుగా నమోదైంది. పెట్రోలియం కోక్ డిమాండ్ 8.6 శాతం పెరిగితే, లూబ్రికెంట్స్, గ్రీజులు 12.3 శాతం ఆదరణను చూశాయి. మొత్తంగా డీజిల్ దెబ్బకు గత ఆర్థిక సంవత్సరం చమురు వినియోగ వృద్ధి కరోనా విజృంభించిన 2019-20, 2020-21ని మినహాయిస్తే దశాబ్దం కనిష్ఠానికే పతనమైనట్టు చెప్పుకోవచ్చు..



www.aakshitha.com
People's voice
అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

# రుణ గ్రహీతలకు శుభవార్త.. వడ్డీరేట్లను తగ్గించిన ఎస్బీఐ

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) రుణ గ్రహీతలకు శుభవార్తను అందించింది. రిజర్వు బ్యాంక్ రెపో రేట్లను పావు శాతం తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఎస్బీఐ కూడా రుణాలపై వడ్డీరేటును అంతేస్థాయిలో కోత పెట్టింది. రెపో లింక్డ్ లెండింగ్ రేటు(ఆర్ఎల్ఎల్ఆర్)ని 25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో రుణరేటు 8.25 శాతానికి దిగొచ్చింది. దీంతోపాటు ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ బేస్డ్ లెండింగ్ రేటు(ఈబీఎల్ఆర్)ని అంతే స్థాయిలో తగ్గించడంతో రేటు 8.65 శాతానికి దించింది. తగ్గించిన రేట్లు ఈ నెల 15 నుంచి అమలులోకి రానున్నట్టు పేర్కొంది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఇప్పటికే రుణాలు తీసుకున్నవారితో పాటు కొత్తగా రుణాలు తీసుకోనున్నవారికి ఆర్థిక ప్రయోజనాలు కలుగనున్నాయి. పడిపోతున్న దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడానికి రిజర్వుబ్యాంక్ ఈఏడాదిలో వరుసగా రెండోసారి వడ్డీరేటును పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే.

## ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కూడా..

ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కూడా వడ్డీరేటును బ్యాంక్ 25 బేసిస్ పాయింట్ల వరకు కోత పెట్టింది. ఈ నెల 15 నుంచి అమలులోకి వచ్చేలా ఏడాది నుంచి రెండేండ్లలోపు డిపాజిట్లపై వడ్డీరేటును 10 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో రేటు 6.8 శాతం నుంచి 6.7 శాతానికి దిగింది. రెండేండ్ల నుంచి మూడేండ్ల లోపు కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై వడ్డీని కూడా 6.9 శాతానికి తగ్గించింది. అంతకుముందు ఇది 7 శాతంగా ఉన్నది. మరోవైపు, 444 రోజుల కాలపరిమితితో కూడిన ప్రత్యేక డిపాజిట్ స్కీం అమృత్ వృష్టి స్కీంను మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ స్కీంపై 7.05 శాతం వార్షిక వడ్డీని ఆఫర్ చేస్తున్నది.

## బీరప్ప కామరాతిల కళ్యాణోత్సవ వేడుకలు



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం గుర్జకుంట గ్రామ కురుమ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో బీరప్ప కామారాతి ల కల్యాణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు జిల్లా, మండల కురుమ సంఘం నాయకులు హాజరై బీరప్ప ఆలయాలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కురుమసంఘము ప్రధాన కార్యదర్శి అందె నాని, కురుమ డివిజన్ అధ్యక్షులు ఓరుగంటి శంకర్, జంగలి యాదగిరి, జంగిలి రాజు, ఆలేటి యాదగిరి,అందె అశోక్, గౌండ్ల శ్రీనివాస్, నంగి కనకయ్య, నంగి చంద్రం, ఈరు భూమయ్య, నంగి మల్లయ్య, శెట్టే బిక్షపతి, బొప్పనపల్లి మల్లేశం పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ చలో వరంగల్ వాలు పోస్టర్ ఆవిష్కరణ



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో చలో వరంగల్ రాజతోత్సవ బహిరంగ వాల్ పోస్టర్ ను జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే%ఃడ% బిఆర్ఎస్ పార్టీ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, జిల్లా రైతుబంధు నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మంగోల్ చంటి లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమల్లో విఫలమైన విషయాన్ని ప్రజలలో తీసుకపోవల్సిన అవసరం ఉన్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ సమయంలో ప్రజలలో విశ్వాసాన్ని కోల్పోయి, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే సమయం దగ్గర్లో ఉందని అన్నారు. ఈ నెల 27న జరిగే బహిరంగ సభను ప్రతి కార్యకర్త కష్టపడి విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, తాడెం రంజిత కృష్ణమూర్తి, యూత్ ఇన్చార్జి శివ గారి అంజయ్య, నాయకులు మంచాల కొండయ్య, యారవ ఆరోగ్య రెడ్డి ,ఎర్రోళ్ల రామచంద్రం ,రాచకొండ శ్రీను, చింతల పరశు రాములు , పచ్చి మడ్ల మహేందర్ గౌడ్, కందుకూరి సిద్ధి లింగం గుప్తా , యాట బిక్షపతి, కూరపాటి మధు, పచ్చిమడ్ల మానస గౌడ్, పాక బాలయ్య , బండి సుదర్శన్ గౌడ్, బుడిగే శీను గౌడ్, ఔషర్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలపురంలో ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణ.

**నడిగూడెం, అక్షిత న్యూస్ :**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుట్టినరోజు రాష్ట్రంలో ఎస్సీల ఏబిసి వర్గీకరణ అమలు కావటం మాదిగలకు శుభదినం అని ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సంపతి లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని వేణుగోపాలపురంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొలుగూరి సైదులు,ఎంఎస్పి మిట్టగనుపుల మోష, ఎంఎస్ఎఫ్ జిల్లా కో కన్వీనర్ పందిటి నవీన్ కుమార్, విహెచ్పిఎస్ రాష్ట్ర మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి రావి స్నేహలత,ఎమ్మార్పీఎస్ నాయకులు సంపతి వీరబాబు, సంపతి రామకృష్ణ , బొమ్మల సైదులు, మొలుగూరి నాగయ్య,సంపతి పిచ్చయ్య, గ్రామ పెద్దలు ఏకో నారాయణ ఇంకా,వేల్పుల సోమయ్య,పోటు ప్రసాద్ రావు,కొల్లు పాపారావు, ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ఎఫ్, విహెచ్పిఎస్, ఎంఎస్పి నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి:విజయ్ రావు.

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

ఎన్నికల సందర్భంగా దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పి హెచ్ పి ఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు కర్ల విజయ్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు నూకపంగు గురవయ్య అధ్యక్షతన నిర్వహించిన విహెచ్పిఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ నెల 19న జరిగే రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సమావేశంలోపు దివ్యాంగులకు పెంచిన పెన్షన్లు అమలుకు ప్రకటన చేయాలన్నారు. ఎగ్జిక్యూటివ్ సమావేశానికి దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి రావి స్నేహలత, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుమొలుగూరి సైదులు, ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు మిట్టగనుపుల మోష, విహెచ్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి తూము వెంకటేశ్వర్లు, పి హెచ్ పి ఎస్ నాయకులు షేక్ అనీష్,కొలపూడి ప్రతిమ, ఎమ్మార్పీఎస్ నాయకులు సంపతి లక్ష్మీనారాయణ, సంపతి వీరబాబు పాల్గొన్నారు.



# సంక్షేమ వసతిగృహంలో ఏసీబీ అధికారుల తనిఖీ





**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని బాలికల (ఎస్సీ) సంక్షేమ హాస్టల్ లో ఏసీబీ అధికారులు మంగళవారం నాడు తనిఖీలు నిర్వహించారు.ప్రభుత్వం ప్రతి ఏటా ఇచ్చే సంక్షేమ ఫలాలు వసతి గృహ విద్యార్థినిలకు అందుతున్నాయా లేవా అని కోణంలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం,నోట్ పుస్తకాల పంపిణీ, దుప్పట్ల పంపిణీ,పరిసరాల పరిశుభ్రత,వార్డెన్ అందుబాటులో ఉంటున్నారా లేదా అనే కోణంలో పరిశీలించారు.మంగళవారం తెల్లవారుజామున ఉదయం 6 గంటలకు ఏసీబీ అధికారులు హాస్టల్లో తనిఖీలు ప్రారంభించారు. హస్టల్ లలో విద్యార్థులకు సంక్షేమ ఫలాలు అందించకుండానే దొంగ బిల్లులు పెట్టి నిధులను కాజేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలలో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.హాస్టళ్లలో ఆహారం సహా సౌకర్యాల ఇతర విషయాలపై ఆకస్మిక సోదాలు చేపట్టినట్లు తెలిపారు. వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న ప్రభుత్వ ప్రయోజనాల తీరును పరిశీలించారు.కొంత కాలంగా ప్రభుత్వ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం పెట్టడం లేదన్న ఫిర్యాదుల మీద దాడులు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ దాడులు స్వయంగా నల్గొండ ఏసీబీ డీఎస్పీ జగదీష్ చందర్ నేతృత్వంలో జరిగాయి.ఆయన వెంట ఇద్దరు మీడియేటర్లు ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి ఆడిటర్ ప్రణయ్ శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు ఉన్నారు.హాస్టళ్లలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో అనేక అవకతవకలు జరిగినట్లు గుర్తించారు,ముఖ్యంగా అధిక సంఖ్యలో విద్యార్థులు ఉండటం,హాస్టళ్లలో ఉండాల్సిన వార్డెన్లు లేకపోవడం వార్డెన్ నెలలో కొన్ని సార్లు మాత్రమే వస్తారని ఏసీబీ అధికారులు గుర్తించినట్లు తెలిపారు. అడ్మిషన్ రికార్డులు 51 మంది విద్యార్థులు ఉండగా పరిశీలనలో 25 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిసింది. అడ్మిషన్ రిజిస్టర్ తో పాటు ఏ విధమైన రికార్డులు సరిగా లేవని తెలిపారు. స్టోర్ రూమ్ లో విద్యార్థులకు సరిపడా సరుకులు లేవని ఉన్నవి కూడా పురుగులు పట్టి ఉండడం వలన విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి తెలిపారు.విద్యార్థులకు సరైన బెడ్స్ లేవని ఎవరు కూడా హాస్టల్లో నిద్రించడం లేదని హాస్టల్ నిబంధనల ప్రకారం విద్యార్థులు హాస్టల్లో ఉండాలి కానీ ఎవరూ ఉండటం లేదని తెలిపారు.ఆడిటర్ ఇన్స్పెక్టర్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఫుడ్ ఇన్స్పెక్టర్ ఇచ్చిన రిపోర్టులు అన్నింటిని కూడా తెలంగాణ ఏసీబీ డీజీ కి అందజేసి సరైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచాలు ఆశించినట్లయితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు సమాచారం ఇవ్వాలని ట్విట్టర్ ఎక్స్ ఏసీబీ ఫేస్బుక్లలో సమాచారం ఇచ్చినట్లయితే చర్యలు చేపడతామని సూచించారు.

# అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం

### మే 2న రానున్న ప్రధాని మోడీ
### మంత్రులు పనితీరు మార్చుకోవాల్సిందే
### కేబినేట్ భేటీ తరవాత మంత్రులతో చంద్రబాబు

**అమరావతి, అక్షిత న్యూస్ :**

:ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి పునఃనిర్మాణంపై పరత్యేక దృష్టిసారించింది.. ఇప్పటికే పలు రకాల పనులకు సీఆర్డీఏ అథారిటీ, ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాయి.. అయితే, గతంలో అమరావతి శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ప్రధాని నరేంద్ర మోడీ.. ఇప్పుడు, అమరావతి పునఃనిర్మాణానికి కూడా రాబోతున్నారు.. మే 2వ తేదీన అమరావతిలో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన కొనసాగనుంది.. అమరావతి పునర్నిర్మాణ పనుల్లో భాగంగా మోడీ పర్యటన ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులకు తెలిపారు.. మూడేళ్లలో శాశ్వత సచివాలయం, అసెంబ్లీ , హైకోర్టు, రహదారులు పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు వివరించారు ఇంఛార్జ్ మంత్రుల పర్యటనల్లో మూడు పార్టీల నేతల భాగస్వామ్యం ఉండాలని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు నాయుడు.. రెవెన్యూ సంబంధిత అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.. రెవెన్యూ సమస్యల్లో పోలీసుల జోక్యం అంశాలను పరిష్కరించాలన్న సీఎం. సూర్యఘర్ పథకం అమలు మరింత వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు.. వచ్చే నెల 2వ తేదీన ఏపీకి ప్రధాని నరేంద్ర మోడీ వస్తారని ఈ సందర్భంగా మంత్రులకు వివరించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. కాగా, కేబినెట్ భేటీ– ముగిసిన తర్వాత మంత్రులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కొన్ని విషయాల్లో ఎన్నిసార్లు చెప్పినా మార్పు రాదా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. తిరుపతిలో గోవుల మృతిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టడంలో మంత్రులు వైఫల్యం చెందారని మండిపడ్డారు. దేశంలో ఎక్కడా అమలు చేయలేని సంక్షేమ కార్యక్రమాలు మనం అమలు చేస్తుంటే.. ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మంత్రులు విఫలం అవుతున్నారని దుయ్యబట్టారు.. జిల్లాలు యూనిట్‌గా తీసుకొని పార్టీ.. ప్రభుత్వం.. మంత్రులు సమన్వయంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్లాలన్నారు.. అంతేకాదు.. ఎన్నిసార్లు చెప్పినా మంత్రుల తీరిలో మార్పు రావడం లేదంటూ అసహనం వ్యక్తం చేశారు.. వ్యక్తిగత కార్యదర్శులు, వోఎస్‌డీలు చేస్తున్న తప్పులు ప్రభుత్వంపై పడుతున్నాయి.. వాటిని సరిదిద్దుకోవాలని హెచ్చరించారు సీఎం చంద్రబాబు.

## బాధితులకు ఆసరా.. సీఎం సహాయ నిధి

**అక్షిత న్యూస్,మాడ్గులపల్లి :**

నాగార్జునసాగర్ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలంలోని పూసలపాడు గ్రామానికి చెందిన సంకోజు లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందడం జరిగింది . స్థానికకాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుచేపూరిసత్యనారాయణ సహాయంతో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.28 వేల రూపాయల చెక్కు మంజూరు చేయడం జరిగింది. మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంచిరైన ఆర్థిక సాయం చెక్కును లబ్ధిదారుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొలగానీ రమేష్ ,పాల్వాయి సైదిరెడ్డి, రోండి వెంకన్న,దైద కృష్ణ,జెరిపోతుల కోటేశ్ ,జొన్నగడ్ల రంగారెడ్డి, గ్యారా ముత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.




## టోల్ గేట్ విషయంలో జోక్యం చేసుకోండి

**జిల్లా కలెక్టర్ కు సిపిఐ బహిరంగ విజ్ఞప్తి**

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి**

టోల్గేట్ విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఈ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. మంగళవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో మండల సిపిఐ కార్యదర్శి, యల్ల బోయిన సింహాద్రి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ... చిల్లేపల్లి వద్ద అఖిలపక్ష ఆధ్వర్యంలో అలాగే సిపిఐ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించిన సందర్భంగా టోల్గేట్ సంబంధించిన యాజమాన్యం వారు, స్థానిక వాహనదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని పత్రికా విలేకరుల సాక్షిగా గరిడేపల్లి,నేరేడుచర్ల, పాలక వీడు సబ్ ఇన్స్పెక్టర్ల సాక్షిగా అఖిలపక్షం నాయకుల ముందు ఒప్పుకొని,ఆ మర్నాడు ప్లేట్ ఫిరాయించిన యాజమాన్యం వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని,ఇంటి వద్ద నుంచి టోల్గేట్ వరకు 60 కిలోమీటర్ల వరకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని సాక్షాత్తు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి పార్లమెంట్లో ప్రకటించినప్పటికీ,అందుకు సంబంధించిన జీవో విడుదల చేయకపోవడం విస్మయం కలిగిస్తోందని అన్నారు.జిల్లాకు,రాష్ట్రానికి చెందిన బిజెపి నేతలు తమ పార్టీకి చెందిన కేంద్ర మంత్రులు,ఎంపీలపై ఒత్తిడి తెచ్చి ప్రజా సమస్యను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో టోల్గేట్ నిర్వహించిన మాదిరిగానే ఇప్పుడు కూడా 20 కిలోమీటర్ల వరకు వాహనదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, టోల్గేట్ దగ్గర ఉండాల్సిన అన్ని రకాల సౌకర్యాలు త్రో వెహికల్స్, అంబులెన్స్,రెస్ట్ రూములు, వాష్ రూమ్ ల తో పాటు పెట్రోల్ డీజిల్ అందుబాటులో ఉంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.






# అట్లీ-అల్లు అర్జున్ మూవీ.. ఇద్దరు బాలీవుడ్ హీరోయిన్లతో రొమాన్స్ చేయనున్న పుష్పరాజ్..!


ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, తమిళ దర్శకుడు కాంబోలో చిత్రం తెరక్కనున్నది. అల్లు అర్జున్ నటించిన పుష్ప-2 ది రూల్ చిత్రం బాక్సాఫీస్‌ని షేక్ చేసింది. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ రూ.1870 కోట్ల గ్రాస్‌ని వసూలు చేసింది. ఇక అట్లీ దర్శకత్వంలో వచ్చిన జవాన్ మూవీ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. సల్మాన్ ఖాన్, నయనతార, దీపికా పదుకొనే చిత్రంలో నటించారు. ఈ రెండు సినిమాల తర్వాత అట్లీ- అల్లు అర్జున్ కాంబోలో ఈ ప్రాజెక్టును అత్యంత భారీ బడ్జెట్‌తో అగ్ర నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ నిర్మిస్తున్నది.




# బ్రదర్.. నా గురించి నువ్వేం బాధ పడకు

సోషల్ మీడియా వచ్చాక, పనిలేని వాళ్లందరికీ పని దొరికినట్టయ్యింది. అదికూడా పైసా ఉపయోగం లేని పని. తమకే కాదు, సమాజానికి కూడా ఏ మాత్రం ఉపయోగం లేని పోస్టులను పెడుతూ ఏరోజుకారోజు సంతృప్తిని పొందే బ్యాచ్ కొందరు తయారయ్యారు. అలాంటి ఓ బ్యాచ్‌కి చెందిన ఒకడు.. హీరోయిన్ నిధి అగర్వాల్ గురించి తన సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టాడు. ఆమెను శ్రీలీలతో పోలుస్తూ.. '2019లో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' తర్వాత ఈమె ఏం చేసింది? ఎన్ని సినిమాలు చేసింది? 2021లో వచ్చిన శ్రీలీల ఇప్పటికి 20 సినిమాలు చేసింది.' అని వ్యంగ్యంగా రాసుకొచ్చాడు. ఆ పోస్ట్ నిధి అగర్వాల్ కంటపడింది. దాంతో ఆమె తనదైన శైలిలో స్పందించింది. ' 'ఇస్మార్ట్ శంకర్' తర్వాత తెలుగు, తమిళం కలిపి మూడ్నాలుగు సినిమాలు చేశా. 'హరిహర వీరమల్లు', 'ది రాజాసాబ్' సినిమాలు సెట్స్‌పై ఉన్నాయి. మంచి స్క్రిప్ట్ అనుకుంటేనే సంతకం చేస్తున్నా. నాకు వరుసగా సినిమాలు చేయాలని లేదు. మంచి సినిమాల్లో భాగం కావడమే నాకు ముఖ్యం. ఇండస్ట్రీలో చాలాకాలం ఉండాలనుకుంటున్నా. కాబట్టి.. బ్రదర్ నా గురించి నువ్వేమీ బాధ పడకు..' అంటూ కౌంటర్ ఇచ్చింది నిధి అగర్వాల్.








# వెంకటేశ్‌తో త్రివిక్రమ్ సినిమా?

వెంకటేశ్- త్రివిక్రమ్.. ఈ కాంబినేషన్ సినిమా కోసం ఆశించని ప్రేక్షకుడు లేడు. వెంకటేశ్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు రాశారు. దర్శకుడయ్యాక ఆయన వెంకీతో సినిమా చేస్తారని అందరూ భావించారు. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ సెట్ కాలేదు. అయితే.. ఎట్టకేలకు వెంకీ, త్రివిక్రమ్‌ల కాంబినేషన్ సెట్ అయ్యిందని విశ్వసనీయ సమాచారం. వాస్తవానికి బన్నీ హీరోగా త్రివిక్రమ్ ఓ సినిమా చేయాలి. అయితే.. అట్లీ ప్రాజెక్ట్‌ని ముందు ఓకే చేశారు బన్నీ. ఆ ప్రాజెక్ట్ పూర్తయ్యే సరికి దాదాపు ఏడాదిన్నర పట్టడం ఖాయం. ఈ లోపు బన్నీ స్క్రిప్ట్ పూర్తి చేస్తూ, మరోవైపు వెంకీతో సినిమా కానిచ్చేయాలని త్రివిక్రమ్ నిర్ణయించారట. వెంకటేశ్‌కి సరిగ్గా సరిపోయే ఫ్యామిలీ డ్రామా సబ్జెక్ట్ త్రివిక్రమ్ దగ్గర సిద్ధంగా ఉందట. త్వరలో షూటింగ్ మొదలుపెట్టి, త్వరగా పూర్తి చేయాలనే సంకల్పంతో త్రివిక్రమ్ ఉన్నారట. ఆ వెంటనే బన్నీ సినిమా మొదలుపెడతారన్నమాట.

# ఏదో ఏదో జరిగెనే ఎద లోపలా..

రాహుల్ విజయ్, నేహా పాండే జంటగా నటిస్తున్న లవ్ అండ్ కామెడీ ఎంటైర్టైనర్ 'ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్'. అశోక్‌రెడ్డి కడదూరి దర్శకుడు. అర్జున్ దాస్యన్ నిర్మాత. త్వరలో సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమాలోని పాటను మేకర్స్ విడుదల చేశారు. 'ఏదో ఏదో ఏదో జరిగెనే ఎద లోపలా.. ఏవో ఏవో కలలు విరిసెనే.. నిన్నా మొన్నా లేదే అరే ఏంటిలా..' అంటూ సాగే ఈ పాటను పూర్ణాచారి రాయగా, సురేశ్ బొబ్బిలి స్వరపరిచారు. కార్తీక్ హరిణి ఆలపించారు. నాయకానాయికల ప్రేమబంధాన్ని ఆవిష్కరించేలా ఈ పాట రూపొందింది. అన్ని వర్గాల ప్రేక్షకులకూ నచ్చే సినిమా ఇదని మేకర్స్ చెబుతున్నారు. అజయ్‌ఘోష్, మురళీధర్‌గౌడ్, గెటప్ శ్రీను, రచ్చ రవి, గంగవ్వ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కార్తీక్ కొప్పెర.

# అవి చిన్న సినిమాలా? పెద్ద సినిమాలా?

ఓవైపు సినిమాలు, మరోవైపు సిరీస్‌తో బిజీగా ఉన్నారు అందాలభామ తమన్నా. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తమన్నాకు.. 'ఆఫర్లు లేకపోవడంతో చిన్న సినిమాల్లో నటిస్తున్నారా?' అనే ప్రశ్న ఎదురైంది. తమన్నా మాట్లాడుతూ 'నా దృష్టిలో చిన్న సినిమా పెద్ద సినిమా అనేది ఉండదు. ఓ తక్కువ బడ్జెట్ సినిమా కంటెంట్ బావుండి హిట్ అయితే.. అదే పెద్ద సినిమా. ఓ భారీ బడ్జెట్ సినిమా కంటెంట్ బాగుండక ఫ్లాప్ అయితే.. అది ఆటోమేటిగ్గా చిన్న సినిమా అయిపోతుంది. కెరీర్ తొలినాళ్లలో 'హ్యాపీడేస్' చేశా. అందులో ఎనిమిదిమంది ప్రధానపాత్రధారుల్లో నేనూ ఒకదాన్ని. ఆ సినిమా మీ దృష్టిలో చిన్న సినిమానా? పెద్ద సినిమానా? ఆ సినిమా బడ్జెంట్ ఎంత? రాబట్టింది ఎంత? రీసెంట్‌గా 'స్త్రీ 2'లో ప్రత్యేక గీతంలో నర్తించా. నాకు డాన్స్ అంటే ఇష్టం కాబట్టే చేశా. నిజానికి ఆ సినిమాలో హీరోనే లేడు. కానీ 900కోట్లు వసూలు చేసింది. అది చిన్న సినిమానా? పెద్ద సినిమానా? ఇక్కడ హిట్ అవ్వడం ముఖ్యం.' అంటూ చెప్పుకొచ్చింది తమన్నా.



## నేరేడుచర్లలో డిసిసిబి డైరెక్టర్ అప్పిరెడ్డి జన్మదిన వేడుకలు.



**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి :**

నేరేడుచర్ల పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు డిసిసి బి డైరెక్టర్ దొండపాడు అప్పి రెడ్డి  జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇటి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అరి బండి సురేష్ బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ జయ బాబు, సీనియర్ నాయకులు చెన్నబోయిన సైదులు, గ్రంథాల మాజీ చైర్మన్ గుర్రం మార్కండేయ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తూరు సైదులు, రాపోల్ నవీన్,పిచ్చిరెడ్డి,మాజీ సర్పంచ్ నాగరాజు,కంప సాటి అంజయ్య,ఇంజమూరి రాజేష్ ,చిట్యాల శీను, లావుడి శీను నాయక్, జింకల భాస్కర్, హుస్సేన్,బుడిగె సతీష్,మలిగిరెడ్డి రాంరెడ్డి,పేరం వెంకన్న,టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారం లేకపోవడంతో బిఆర్ఎస్ కుయుక్తులు

### ప్రభుత్వాన్ని కూల్చే దమ్ముందా చూపండి

### మాజీమంత్రి, సలహాదారు షబ్బీర్ వ్యాఖ్యలు

**కామారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

):రేవంత్ రెడ్డి సర్కార్‌ను కూల్చి వేస్తామంటూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీమంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మండిపడ్డారు. అధికారం లేకపోయే సరికి బిఆర్ఎస్ నేతలు తట్టుకోలేక పోతున్నారని అన్నారు. కొత్త వ్ఆయఖ్యలపై మంగళవారం ఉదయం స్పందిస్తూ.. అధికార దాహంతో బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని విమర్శించారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి అంటే కేసీఆర్ బినామీ అని ఆరోపించారు. కేసీఆర్ మాటలనే కొత్త ప్రభాకర్‌రెడ్డి చెప్పారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌తో భూములను అక్రమంగా దోచుకుని.. వారి అనుయాయులకు కట్టబెట్టారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. అక్రమంగా దోచుకున్న భూములను తమ ప్రభుత్వం.. వెనక్కి తీసుకుంటుందని బీఆర్ఎస్ నేతలు భయపడుతున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో అక్రమ సంపాదనతో లాభపడ్డ నేతలే తమ ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా కొనాలని వారు చూస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతల తాటాకు చప్పుళ్లకు తాము భయపడమని వారికి వార్నింగ్ ఇచ్చారు. తప్పు చేసిన వారికి సంకెళ్లు వేసి తీరుతామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ఎంతమందిని కొంటారో కొనాలంటూ వారికి సవాల్ విసిరారు. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూల్చి ఆ కుర్చీలో కూర్చోవాలని.. తండ్రీ, కొడుకులు పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ఎవరూ కూల్చలేరంటూ షబ్బీర్ స్పష్టం చేశారు. దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన బిల్డర్లు, పారిశ్రామి కవేత్తలు ప్రభుత్వాన్ని పడగొట్టాలంటున్నారని చెప్పుకొచ్చారు. అవసరమైతే ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని, ఆ ఖర్చును తాము భరిస్తామంటున్నారని హాట్ కామెంట్స్ చేశారు. పిల్లల నుంచి పెద్దల దాకా అందరూ కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారని, కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని జోస్యం చెప్పిన ఆయన.. రాజకీయాల్లోకి వచ్చాక సిన్సియర్‌గా ఉంటే కుదరడం లేదని.. దురుసుగా ఉంటే ఎలా ఉంటుందో చూపిస్తానని చెప్పారు.

## ప్రభుత్వాన్ని కూలుస్తామంటే ఊరుకోం


### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ హెచ్చరిక

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చుతామంటే చూస్తూ ఊరుకోం అని.. ఇక్కడ ఎవరూ చేతులు కట్టుకుని కూర్చోలేదంటూ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు హెచ్చరించారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంత అవినీతి చేసిందో.. ఎంత దోచుకుందో.. కాంట్రాక్టర్ల పేరుతో తెలంగాణ జనం సొమ్మును ఏ విధంగా లూటీ చేసిందో అనటానికి.. కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలే  నిదర్శనం అంటూ దుమ్మెత్తిపోశారు.  దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తోపాటు– మంత్రులు, ఎమ్మెల్యే స్పందించారు. కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన బిల్డర్లు, పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వాన్ని పడగొట్టాలంటున్నారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మంత్రులు, నేతలు కౌంటర్ ఇచ్చారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ స్పందిస్తూ.. చోటామోటా కాంట్రాక్టర్లు కూల్చితే కూలే ప్రభుత్వం కాదని, ఎమ్మెల్యేల సంపూర్ణ మద్దతు తనకు ఉందని చెప్పారు. చోటామోటా బ్యాచ్‌కి భయపడమని, బీఆర్ఎస్ పదేండ్లు యథేచ్ఛగా దోచుకుందని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ కు అమ్ముడు, కొనుగోలుపై అనుభవం ఉందని, ఎమ్మెల్యేలు సంతలో పశువులు కాదని పీసీసీ చీఫ్ కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ నేతలకు కనీస గౌరవం లేదని, డబ్బులకు అమ్ముడు పోయే ఎమ్మెల్యేలని బీఆర్ఎస్ అంటోందని, ప్రభుత్వ పెద్దలతో చర్చించి కొత్త ప్రభాకర్ వ్యాఖ్యలపై తగిన నిర్ణయం తీసుకుంటామని పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ చెప్పారు.



# ఇందిరమ్మ లబ్దిదారులకు శుభవార్త







## తొలివిడతలో 12 మందికి చెక్కుల పంపిణీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల కలను సాకారం చేసే దిశగా మరో అడుగు వేసింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మొదటి విడతలో లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించే కార్యక్రమంలో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం 12 మంది లబ్ధిదారులకు లాంఛనంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రూ. 20.19 కోట్లను 2,019 మంది లబ్ధిదారులకు విడుదల చేశారు. పైలట్ ప్రాజెక్ట్ కింద మొదటి విడతలో 70,122 ఇళ్లను మంజూరు చేసిన ప్రభుత్వం, ఇందులో బేస్‌మెంట్ నిర్మాణం పూర్తి చేసుకున్న 2,019 మందికి ఈ నిధులను అందించింది. ఇప్పటివరకు 13,500 ఇళ్లు గ్రౌండింగ్ ప్రక్రియను పూర్తి చేసుకున్నాయి. ఈ పథకం ద్వారా పేదలకు సొంత ఇల్లు అనే కలను సులభతరం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని తెలిపారు. బేస్‌మెంట్, గోడలు లేదా శ్లాబ్ నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులు అధికారుల కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదు. మీరే ఫోటో తీసి



మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే, డబ్బులు నేరుగా మీ బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ వినూత్న విధానం లబ్ధిదారులకు సమయం ఆదా చేయడమే కాక, నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం చేస్తుందని అంటున్నారు. ఇళ్ల నిర్మాణం విషయంలో కొన్ని మార్గదర్శకాలను కూడా మంత్రి వివరించారు. లబ్ధిదారులు కనీసం 400 చదరపు అడుగులు, గరిష్టంగా 600 చదరపు అడుగుల లోపు ఇంటిని నిర్మించుకోవాలి. ఇది లబ్ధిదారులకు సౌకర్యవంతమైన, సమర్థవంతమైన గృహాలను అందించడంలో సహాయపడుతుందని పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం పట్ల తన నిబద్ధతను మరోసారి చాటుకుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లక్షలాది కుటు–ంబాలకు సొంత ఇల్లు అనే కలను సాకారం చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కారు పనిచేస్తోంది. ఈ పథకం రాష్ట్రంలో గృహ నిర్మాణ రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తుందని, లబ్ధిదారుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని అంతా ఆశిస్తున్నారు

# రాష్ట్రంలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం

## అనేకకార్యక్రమాలు అమలుచేసి చూపాం సిఎల్‌పి సమావేశంలో మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**




కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎంతో నిబద్ధతతో పనిచేస్తోందని, లబ్ధిదారులు ఈ పథకాలను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క  ఉద్ఘాటించారు. తెలంగాణ కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ (సీఎల్పీ) సమావేశంలో మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయం కోసం చేపట్టిన చరిత్రాత్మక నిర్ణయాల గురించి వివరించారు. 21 వేల కోట్లతో రైతు




రుణమాఫీ, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, 56 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల నియామకం, 8 వేల కోట్లతో యువతకు అవకాశాలు, సన్న ధాన్యంపై రూ.500 బోనస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఇవి కేవలం సంఖ్యలు మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో నిజమైన మార్పును తీసుకొస్తున్నాయని అన్నారు. సంక్షేమం ఒక ఎత్తైతే, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చరిత్రాత్మక నిర్ణయాలు మరో ఎత్తని ఆయన పేర్కొన్నారు. 'ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన వంటి అంశాలను మేము పకడ్బందీగా పూర్తి చేశాం. ఈ రెండు అంశాలు గత దశాబ్దాలుగా ఎందరో గొప్ప నాయకులు సాధించలేనివి. మన ప్రభుత్వం ధైర్యంగా, అందరితో చర్చించి, పారదర్శకంగా ఈ లక్ష్యాలను నెరవేర్చిందని విక్రమార్క గర్వంగా చెప్పారు. ఈ నిర్ణయాలు దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తాయని, ఇప్పటికే బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ కోసం డిమాండ్ మొదలైందని ఆయన అభిప్రాయపడ్డారు. 'ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును ఆమోదించాం. ఇది సామాజిక న్యాయం దిశగా కాంగ్రెస్ చేసిన గొప్ప అడుగని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ గతంలో భూసంస్కరణల వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకుందని, అందుకే దేశంలో సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిందని విక్రమార్క గుర్తు చేశారు. అయితే, బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ వంటి నిర్ణయాలు గతంలో పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలకు రుచించడం లేదని ఆయన విమర్శించారు. ఈ నిర్ణయాలు వారి అస్తిత్వానికే సవాల్ విసురుతాయి. అందుకే బీఆర్ఎస్, బీజేపీ కలిసి కుట్రలు చేస్తూ, ఉన్నది లేనట్టు–, లేనిది ఉన్నట్టు– చిత్రీకరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. కంచ గచ్చిబౌలి వివాదంపై కూడా ఆయన స్పందిస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే భయంతో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ఆర్టిఫిషియల్ ఇం–టె–లిజెన్స్‌ను ఉపయోగించి అసత్య ప్రచారం చేస్తున్నాయి. వారు ఏనుగులు, పులులు తిరుగుతున్నాయని చెప్పినా, ప్రజలు సత్యాన్ని గుర్తిస్తారని వ్యాఖ్యానించారు. చివరగా, బహుజన వర్గాలను చైతన్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ కుల సర్వే మీ కోసం, మీ హక్కుల కోసం కాంగ్రెస్ చేసింది. మాతో కలిసి నడవండి, బహుజన శక్తిని చాటి చెప్పండని ఆయన కోరారు.




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## నకిలీ విత్తనాలు సమన్వయంతో అరికడుదాం



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

బుధవారం, 16 ఏప్రిల్ 2025 | పేజీలు : 8


# అర్హులకు ఇళ్లు అందించాలి

## సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

వార్త 2లో





## గుగ్గిళ్ళ దివ్యమూర్తికి మోటాపురంలో ఘనంగా సన్మానం

వార్త 8లో




## హరిజనవాడలో ఇంటి ఇంటికి "బడిబాట" ప్రచారం

వార్త 8లో

## పద్మశ్రీ వనజీవి రామయ్య పై కార్టూన్స్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాలో కోటి మొక్కలు నాటిన పద్మ శ్రీ వనజీవి రామయ్య మృతికి ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంటపల్లి సత్యానారాయణ తన కార్టూన్ ద్వారా నివాళులర్పించారు. 2017లో వన జీవి రామయ్యకు పద్మశ్రీ అవార్డు లభించిన సమయంలో వెంటపల్లి తన కార్టూన్ ద్వారా రామయ్యకు అభినందనలు తెలిపారు. ఇప్పుడు వనజీవి రామయ్య మృతితో చెట్లు కన్నీటి పర్యం తమైన రీతిలో కార్టూన్ వేసి వెంటపల్లి వేసిన కార్టూన్ అందరిని ఆలోచింపజేసేలా ఉంది.



## బీమ్ సోల్జర్స్ ఫౌండేషన్‌కు డా. శ్రీనివాస్ రెడ్డి చేయూత

### రూ. 10వేలు ఆర్థిక సహాయం



**అక్షిత న్యూస్,మాడ్గులపల్లి:**

మాడ్గులపలి మండలం తోపుచర్ల గ్రామం లోని బీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ కు గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా.ఎరెడ్ల.శ్రీనివాస్ రెడ్డి చేయూత నందించారు. సోమవారం నిర్వహించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలలో ...మిగతా 2లో



## పోచమ్మ గుడి పనులు ప్రారంభించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్

వార్త 8లో

# మహిళలు సామాజిక సమానత్వం సాధించాలి

## ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి




**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

స్త్రీలకు అన్ని రంగాలలో సామాజిక సమానత్వం సాధించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. మంగళవారం ఐద్వారాష్ట్రకమిటీఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన పూలే అంబేద్కర్ యాదిలో మహిళ హక్కుల పరిరక్షణ యాత్ర హైదరాబాదులో ప్రారంభమై సూర్యాపేట జిల్లా కేంద్రముకు రాత్రి చేరుకుంది. ఈ యాత్రకు ఐద్వా సూర్యాపేట జిల్లా కమిటీ, ఎస్ఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కెవిపిఎస్ సంఘాల నాయకులు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఘన స్వాగతం పలికారు. మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం నుండి రైతు బజారులోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు,మానభంగాలు పెరిగాయని ఆరోపించారు. విద్య, వైద్యం, ఉపాధి కల్పనలో ఇంకా స్త్రీలు వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. మహిళలు, విద్యార్థులపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలను అరికట్టడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని అన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఓటిటీ, వెబ్ సిరీస్ లు, పోర్న్ వెబ్సైట్లను నిషేధించాలని డిమాండ్ చేశారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ దేశంలో గంజాయి, మారక ద్రవ్యాల విక్రయాలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్టం చేసి కేరళ వామపక్ష ప్రభుత్వం తరహాలో16 రకాల నిత్యవసర వస్తువులనుఅందించాలన్నారు. కులాంతర వివాహితులకు రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన గేయాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగేళ్ల వెంకటచంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శిలు ఆశలత, భారతి, షబానా, స్వరూప, నర్మద, ఐద్వా జిల్లా కార్యదర్శి మద్దెన జ్యోతి, ఐద్వాజిల్లా నాయకురాలు పిండిగా నాగమణి, షేక్ ఖాజాబీ, రమాదేవి, చెరుకు ఏకలక్ష్మి, కొప్పుల రజిత, సృజన, మంగమ్మ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షాప్రధాన కార్యదర్శి ములకలపల్లి రాములు, సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శికోలిశెట్టియాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్, ప్రైవేటు ఉపాధ్యాయుల సంఘం జిల్లా కన్వీనర్ జిల్లా పల్లి నరసింహారావు,ప్రజానాట్యమడలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ కు డా. శ్రీనివాస్ రెడ్డి చేయూత

(మొదటి పేజీ తరువాయి)

ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన తల్లిదండ్రులు తోపుచర్ల గ్రామపంచాయతీ ప్రథమ సర్పంచ్ఏరెడ్ల.పెదరాంచంద్రారెడ్డి - రాములమ్మ దంపతుల జ్ఞాపకార్థం భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ కు రూ. 10వేలు నగదు ఆర్థిక సహాయం అంద జేశారు.ఈ ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రయాణించి ఆయన ఆశయాలు సాధనకు ప్రతి ఒక్కరు విద్యనభ్యసించి జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. విద్యతోనే సామాజిక ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు చదవాలి ప్రతి ఒక్కరూ ఎదగాలి అనే సంకల్ప సిద్ధికి తానుఎల్లప్పుడుచేయూత నందించేందుకుకృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ రెడ్డిని బీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు సతీష్, భీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రణవ్ ప్రధాన కార్యదర్శి అశోక్ సహాయ కార్యదర్శి శ్రీకాంత్ కోశాధికారి వేణు వల్లపుదాస్ ప్రతాప్ తెలంగాణ రజక సంక్షేమ సంఘం తోపుచర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు రాచూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అప్పగించాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ తూర్పు జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అప్పగించాలని తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వరంగల్ జిల్లా అధ్యక్షులు పొడేటి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ నగరంలోని దేశాయిపేటలో వరంగల్ తూర్పు నియోజకవర్గ జర్నలిస్టుల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద చేపట్టిన దీక్షలకు మంగళవారం టీడబ్ల్యూజేఎఫ్ యూనిట్ బృందం సందర్శించి సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా జర్నలిస్టులు ఎన్నో సవాళ్లను, ఒడిదుడుకులు ఎదుర్కొంటూ వృత్తి ధర్మాన్ని నెరవేర్చుతున్నారన్నారు. ప్రజలను చైతన్యవంతులుగా చేయడంలోనూ, ప్రభుత్వానికి, ప్రజలకు నడుమ వారధిగా వ్యవహరిస్తూ తమ వృత్తిని కొనసాగిస్తున్నారని తెలిపారు. కిందటి బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీల అమలలో పూర్తిగా నిర్లవహిస్తూ వచ్చాయన్నారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా బీఆర్ఎస్ మోసగించిందని, తాము అధికారంలోకి రాగానే నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అప్పగిస్తామని హామీనిచ్చిందన్నారు. మిగతా వారందరికి ఇండ్ల స్థలాలు ఇస్తామని కాంగ్రెస్ మేని ఫెస్టోలో పేర్కొందని గుర్తు చేశారు. గడిచిన యేడాదిన్నరలో ప్రభుత్వానికి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చారన్నారు. కలిసిన



ప్రతి సారి హామీలు, వాయిదాలతో కాలం వెల్లబుచ్చుతూ వచ్చారే గానీ అమలు చేసిన పాపానా పోలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జక్కుల విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మచ్చిక వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా కార్యదర్శి బొట్ల స్వామి దాస్, ఈర్ల సురేందర్, కోశాధికారి గాయపు రాజు రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సదరం కుమార్, విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొనగా అజయ్,గంగా రాజు, నాగరాజు,అశోక్,హరి, జన్ను శ్యామ్, సత్యం,నరేష్,భాస్కర్,సురేందర్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

# అర్హులకు ఇళ్లు అందించాలి

## సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

**అక్షిత న్యూస్ మాడ్గులపల్లి:**

ప్రభుత్వం గృహ నిర్మాణశాఖ ద్వారా అందించే ఇందిరమ్మ ఇండ్లను రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన పేదలకు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి కోరారు.మంగళవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో మండల కమిటీ సభ్యుడు గడగోజు వెంకటాచారి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో అయన పాల్గొన్నారు.ఈ సందర్బంగాఅయనమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు విషయంలో ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా రాజకీయ పార్టీలకు అతీతంగా మంజూరు చేయాలన్నారు.గ్రామాల్లో ఇళ్ళు లేని పేదలు ఎంతో మంది ఉన్నారని కనీసం వారికి ఖాళీ స్థలం కూడా లేదన్నారు.గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా మార్చి ఇళ్ళు లేని పేదలకు పంచి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలన్నారు.అదేవిధంగా యువతకు స్వయం ఉపాధి కొరకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం,మహిళలకు ఆత్మీయ భరోసా వంటి పథకాల్లో అర్హులైన లబ్ధిదారులను మాత్రమేఎంపికచేయాలన్నారు.పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులు,పెన్షన్ లను వెంటనే మంజూరుచేయాలన్నారు.ఏండ్లు గడుస్తున్నప్పటికీ నూతనంగా వివాహం చేసుకున్న వారికి రేషన్ కార్డులు లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నారన్నారు.వృద్దాప్య,వితంతు, కలాల్ పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని అయన డిమాండ్ చేశారు.గ్రామాల్లో నెలకోన్న స్థానిక సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు.ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు సరైన ధర కల్పించడం లేదన్నారు.అకాల వర్షాల వలన రైతులు తీవ్ర నష్టపోయే విధంగా ఉన్నందున అన్ని రకాల ధాన్యాన్ని మద్దతు ధరకు వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో అర్హులైన పేదలను గుర్తించాలని పథకాల అమలు విషయంలో ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా మంజూరు చేయాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి, పుల్లెంల శ్రీకర్, పతాని శ్రీను,అయితగాని విఘ్ను, జూకురి నాగయ్య ,ఊరుకొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో కౌలు రైతు కుదేలు

## ఇదురుగాలులకు టమాట పంట ధ్వంసం

## కౌలురైతు లింగయ్య కు రూ. 1లక్ష పంటనష్టం



**అక్షిత న్యూస్ మాడ్గులపల్లి :**

ఆదివారం అకస్మాత్తుగా కురిసి న అకాల వర్షంరైతులకుఅపార నష్టాన్ని చూపించింది. ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కురిసిన వర్షం కారణంగా వరి పొలాలు నెలకొరిగిపోగా టమాట మామిడి మిరప బత్తాయి కాయలు నెల రాలిపోయాయి. ఆరుగాల శ్రమించి వ్యాయా ప్రాయాసపలకు ఓర్చుకొని సాగుచేసిన పంటలు తీరా చేతికొచ్చేముందు అకాల వర్షం రావడంతో అపారమైన నష్టం వాటిల్లిందని భావిత రైతులు వాపోతున్నారు. అకాల వర్షాల కారణంగా మాడుగులపల్లి మండలం తోపు చర్ల గ్రామంలో వరి టమాట బత్తాయి మామిడి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఉరుములు మెరుపులతో కూడిన గాలివానకు వరి చేలునెల వాలి బత్తాయి మామిడిపండ్లురాలిపోవడంతో పాటుటమాటాపంటలు ధ్వంసం అయిపోయాయి. తోపుచర్ల గ్రామానికి చెందిన రైతు గున్ రెడ్డి నారాయణరెడ్డి వరిపొలం పూర్తిగా నెలవారీ పోగా కౌలు రైతు నాగిళ్ల లింగయ్య సాగుచేసిన ఎకరం టమాట పంట ధ్వంసం కావడంతో లక్ష నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు. కౌలుకు తీసుకున్న పొలంలో అప్పుసప్పుచేసి సాగు చేసిన టమాట పంట ధ్వంసం కావడంతో పంటకోసం అప్పుచేసి పెట్టిన పెట్టుబడి అప్పు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారులు స్పందించి పంటనష్టం పరిహారం అందించాలని ఆయన కోరారు.

# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఊకల్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ ఛైర్మెన్ కుందూరు రామచంద్ర రెడ్డి, ఎర్ర కుంట తండా లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.రైతులు కష్టపడి పండించిన పంట ను దళారులకు అమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర తో పాటు 500 రూపాయల బోనస్ ను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కిరణ్ కుమార్, పాక్స్ సీఈఓ సోమి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కృష్ణమాచార్యులు,గుగులోత్ శ్రీనివాస్, జినుగు రత్నాకర్ రెడ్డి,సూధుల నిఖిల్, రాంబాబు, హరినాథ్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు అందుకున్న ఐత సంపత్

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలం కేంద్రానికి చెందిన అంబేద్కర్ వాది సామజిక కార్యకర్త ఐత సంపత్ గత కొన్ని ఏళ్ళ నుంచి దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మానవ దృక్పథంతో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డును అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలలో భాగంగా అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు ఈ అవార్డును అందజేశారు. తన సేవలను గుర్తించి దళిత రత్న అవార్డు కు తెలంగాణ ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగిందని ఈ దళిత రత్న అవార్డు రావడం సంతోషంగా ఉందని సంపత్ అన్నారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్

## మండల ఉపాధ్యక్షులు దున్నా శ్రీనివాస్.

**నడిగూడెం, అక్షిత న్యూస్:**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దున్నా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వర్గీకరణకై చేసిన 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం వర్గీకరణ అమలకు నిర్ణయం తీసుకుందన్నారు. 2024 ఆగస్టు 1న సుప్రీంకోర్టులో వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిన వెంటనే రాష్ట్ర అసెంబ్లీలో దేశంలో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేస్తామని అసెంబ్లీలో మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ ల వర్గీకరణ అమలు కార్యరూపం దాల్చేందుకు జస్టిస్ సెమీమ్ అక్తర్ తో ఏక సభ్య కమిషన్ వేసి, కమిషన్ కు రాష్ట్రమంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ని చైర్మన్ గా నియమించడంతో మంత్రి ఉత్తమ్ ప్రత్యేక చొరవ తీసుకొని కమిషన్ నివేదికను త్వరగా పూర్తి చేసుకొని అసెంబ్లీలో మార్చి 18న వర్గీకరణ బిల్లును ఆమోదించి, నెలరోజుల లోపే గవర్నర్ ఆమోదం పొంది వెంటనే ఆమోదించేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కమిషన్ చైర్మన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంత్రి మండలి సభ్యులకు కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తీసుకోవడం శుభ పరిణామం మని ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు అని అన్నారు.

# బిఆర్ఎస్ చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో చలో వరంగల్ రాజతోత్సవ బహిరంగ వాల్ పోస్టర్ ను జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే%ఽ% బిఆర్ఎస్ పార్టీ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, జిల్లా రైతుబంధు నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మంగోల్ చంటి లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమల్లో విఫలమైన విషయాన్ని ప్రజలలో తీసుకపోవల్సిన అవసరం ఉన్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ సమయంలో ప్రజలలో విశ్వాసాన్ని కోల్పోయి, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే సమయం దగ్గర్లో ఉందని అన్నారు. ఈ నెల 27న జరిగే బహిరంగ సభను ప్రతి కార్యకర్త కష్టపడి విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, తాడెం రంజిత కృష్ణమూర్తి, యూత్ ఇన్చార్జి శివ గారి అంజయ్య, నాయకులు మంచాల కొండయ్య, యారవ ఆరోగ్య రెడ్డి ,ఎర్రోళ్ల రామచంద్రం ,రాచకొండ శ్రీను, చింతల పరశురాములు , పచ్చి మడ్ల మహేందర్ గౌడ్, కందుకూరి సిద్ధి లింగం గుప్తా , యాట బిక్షపతి, కూరపాటి మధు, పచ్చిమడ్ల మానస గౌడ్, పాక బాలయ్య , బండి సుదర్శన్ గౌడ్, బుడిగే శీను గౌడ్, ఔషర్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలి...





## సెంటర్ నిర్వాహకులను ఆదేశించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి రోజు కేంద్రాలను పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జనగామ మండలం పెంబర్తి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఓపీఎంఎస్ లో వివరాలను నమోదు చేయాలన్నారు. తద్వారా రైతులకు సకాలంలో డబ్బులు అందుతాయని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లో కేంద్రంలో ఉండరాదు అన్నారు. రైతులు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని రిజిస్టర్లో నమోదు చేస్తూ ప్రతిరోజు తేమశాతం నమోదు చేయాలన్నారు. తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. నిత్యం అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, పౌరసరఫరాల శాఖ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలన్నారు. అదరపు కలెక్టర్ వెంట పౌరసరఫరాల అధికారి సరస్వతి, సహకార శాఖ అధికారి రాజేందర్ రెడ్డి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ హథిరాం , ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది రైతులు ఉన్నారు.

# యువతి యువకులు కంప్యూటర్ శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలి



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

యువతి యువకులు కంప్యూటర్ శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని నేలకొండపల్లి ఎస్సై సంతోష్ పిలుపునిచ్చారు. నిన్న నేలకొండపల్లి సిపిఎం కార్యాలయంలో నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు అధ్యక్షతన జరిగిన కంప్యూటర్ శిక్షణ ప్రారంభ సభలో ఆయన మాట్లాడుతూ అత్యంత విలువైన కంప్యూటర్ విద్య యువతీ యువకులు ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకొని తమ కుటుంబాలకు అండగా నిలబడాలని యువతీ యువకులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమాజంలో యువతి యువకులు బావి భారత పౌరులుగా సన్మార్గంలో నడవడానికి ఈ వృత్తి విద్య అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎన్నారై ఫౌండేషన్ బయ్యన బాబురావు సత్యసాయి సేవా ట్రస్ట్ వంగవీటి కృష్ణారావు సత్యసాయి సేవా ట్రస్ట్ కన్వీనర్ గెల్లా వెంకటరమణ గుప్తా బాధ్యులు శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో విలువలతో కూడిన జీవనం గడపటానికి చదువు ఇతర వృత్తి విద్యలు ఎంతో అవసరం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలకి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఉచిత కంప్యూటర్ శిక్షణలో ఉత్తీర్ణులైన యువతి యువకులకు ఎస్సై సంతోష్ సర్టిఫికెట్లుఅందజేశారు. ఈ కార్యక్రమంలో నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్ కార్యదర్శి కెవి రామిరెడ్డి ఫౌండేషన్ ట్రెజరరీ గుడవర్తి నాగేశ్వరరావు ఫౌండేషన్ సభ్యులు కొంగర నారాయణరావు గుత్తాలక్ష్మీ నరసయ్య కట్టెకోల వెంకటేశ్వర్లు భూక్య కృష్ణ బెల్లం లక్ష్మి దండా సూర్యనారాయణ మందడపు శ్రీనివాసరావు దుగ్గి వెంకటేశ్వర్లు దివ్యాంగుల జేఏసీ చలమయ్య సామల మల్లికార్జున తాటికొండ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నవీన్-స్వర్ణ నూతన వధూవరులను ఆశీర్వదించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్యా చిన్నయ్య నాయక్

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని కొర్లబోడు తండా గ్రామపంచాయతీలో భూక్య కిషన్-గోరి దంపతుల పుత్రుడు నవీన్-స్వర్ణ వివాహ వేడుకల్లో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా చిన్నయ్య నాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన వధూవరులు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని వారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో భూక్యా వెంగల్ గ్రామ శాఖ అధ్యక్షుడు బానోత్ రాజ్ కుమార్ భూక్యా మాల్సుర్ భూక్యా బన్సి లాల్ మాలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# కొనేది ఎప్పుడు....?



**నంగునూరు అక్షిత ప్రతినిధి**

నంగునూరు మండలంలో పలు గ్రామాలలో ఐకెపి, పాలమాకుల కోపరేట్ వద్ద కోనుగోలు కేంద్రాలను తూతూ మంత్రంగా ప్రారంభించారు. ప్రారంభించి రోజులు గడుస్తున్నప్పటికీ లారీ వచ్చేది లేదు రైతుల వడ్లు కొనేది లేదు. ఒకపక్క మండలంలో అకాల రాళ్ల వర్షానికి బెంబేలు పెట్టుకుని రైతులు బిక్కిబిక్కి మని ఏడుస్తూ మిగిలిన పంటను కోసి రైతు కొనుగోలు కేంద్రాలలో కి వస్తే ఇక్కడ అధికారులు, ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యం చేస్తుందని తమ బాధను వ్యక్తం చేశారు. తక్షణమే కొనుగోలు కేంద్రంలో ఉన్నటువంటి వడ్లను కొని రైతులకు మేలు చేయాలని రైతులు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు.

# నేలకొండపల్లి తహసీల్దార్ గా వి వెంకటేశ్వర్లు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నూతన తహసీల్దార్ గా ఓరుగంటి వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఖమ్మం కలెక్టరేట్ ధరణి విభాగంలో తహసీల్దార్ గా పనిచేసి బదిలీపై వచ్చారు. సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భూభారతి పైలెట్ ప్రాజెక్టుగా నేలకొండపల్లి మండలం ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మండలంలో భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో పాల్గొన్న ఈదుకంటి రవీందర్ రెడ్డి




**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని గన్నారం, తేట్టకుంట తండా, తిరుమలాయపల్లి గ్రామాలలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పాల్గొని, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ పాదయాత్రకు వివిధ గ్రామాలలో గ్రామ ప్రజలు అడగడుగునా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణలో దేశ ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని, రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజా సౌమ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ సాహితీవేత్త నంది అవార్డు గ్రహీత బుక్కాను ఘనంగా సన్మానించిన రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

## -బుక్క సామాజిక సేవలను ప్రశంసించిన వద్దిరాజు





**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ప్రముఖ సాహితీ వికాస వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బుక్కా సత్యనారాయణకు సాహిత్యంలో నంది పురస్కారం జాతీయ ఉగాది పురస్కారం హైదరాబాదులోని సుందరయ్య కళానిలయంలో ఆదివారం ప్రముఖుల చేతుల మీదుగా ఈ పురస్కారాలను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ఢిల్లీ హైకోర్టు జడ్జ్ బిఎస్ నారాయణ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రిటైర్ జడ్జ్ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ చంద్రయ్యల చేతుల మీదుగా ఒకేసారి మూడు పురస్కారాలు అందుకున్నారు. హైదరాబాదుకు చెందిన ప్రముఖ సంస్థ ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ సంస్థ 20వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలో ఖమ్మం నగరానికి చెందిన కవి రచయిత సామాజిక సేవకులు బుక్కా సత్యనారాయణ ఒకే వేదికపై ఒకే సంస్థ నుండి వేరువేరు విభాగాల్లో మూడు పురస్కారాలు మూడు విశిష్ట పురస్కారాలు అందుకున్న తొలి జిల్లా వ్యక్తిగా అరుదైన గుర్తింపు పొందారు. రెండు తెలుగు రాష్ట్రాలలో సాహిత్య సామాజిక రంగాల్లో సేవలందించిన కవి రచయిత సామాజిక సేవకులు సత్యనారాయణ సేవలను గుర్తించి హైదరాబాదుకు ఆహ్వానించి పురస్కారం అందించి గౌరవించడం గొప్ప సాంప్రదాయమని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో పాల్గొని అప్పటి ముఖ్యమంత్రిచే సాహితీ పురస్కారం నగదు పురస్కారం అందుకున్నారని దీనికి నేను ఎంతో గర్విస్తున్నానని వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో నిర్వహించిన 6 ప్రపంచ తెలుగు రచయితల మహాసభల అన్నింటిలో పాల్గొని జిల్లా స్థాయి నుండి రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదిగారు. డాక్టర్ సి నారాయణ రెడ్డి గజల్ శ్రీనివాస్ మండలి బుద్ధ ప్రసాద్ గుత్తికొండ సుబ్బారావు సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జ్ జివి రమణ ఏపీ హైకోర్టు రిటైర్డ్ జడ్జి శేష సాయి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు వంటి ప్రముఖులతో సాహితీ పురస్కారాలు తీసుకోవడం నాకు గర్వంగా ఉందని వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఒంగోలు రాజమండ్రి విశాఖపట్నం మచిలీపట్నం విజయవాడ వరంగల్ కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఈ రెండు తెలుగు రాష్ట్రాలలో సాహితీ సభల్లో కీర్తి పురస్కారాన్ని అందుకున్నారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి ఉధృతంగా ఉన్న సమయంలో చనిపోయిన వారిని ఖననం చేయుట చికిత్స పొందుతున్న వారికి అండగా ఉండి వైద్య సహాయం ఇప్పించటం కరోనా పరిస్థితులపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల్లో విరివిగా పాల్గొని మానవత్వం గల వ్యక్తిగా సమాజానికి సేవలు అందించి ఇన్ని జాతీయ పురస్కారాలు తీసుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. సత్యనారాయణ కవి గా రచయితగా సమాజ సేవకులుగానే కాక వికాస వేదిక గౌరవాధ్యక్షులుగా తెలంగాణ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మునిసిపల్ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులుగా అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా సీనియర్ సిటిజన్ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులుగా కూడా బహుముఖ సేవలందిస్తున్నారని ప్రశంసించారు. సత్యనారాయణ మునుముందు ఇంకా ఎన్నో పురస్కారాలు అవార్డులు అందుకోవాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల గాంధీ మేకల బిక్షమయ్య మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు విజయ్ కుమార్ కేదాసు నరసయ్య తెలంగాణ ఉద్యమకారులు నరేందర్ ఈ కార్యక్రమానికి వచ్చిన మధిర సత్తుపల్లి పెనుబల్లి కొత్తగూడెం ఎల్లందు నుండి పెద్ద ఎత్తున వారి అభిమానులు బంధువులు స్నేహితులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు అందుకున్న నర్మెట ముద్దుబిడ్డ....

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**



మందకృష్ణ మాదిగ నాయకత్వంలో విద్యార్థి దశ నుండి మొదలుకొని నిర్విరామంగా మాదిగ దండోరా ఉద్యమంలో విద్యార్థుల యొక్క సమస్యలపై మాదిగ జాతి కోసం, వర్గీకరణ కోసం ఎన్నోసార్లు పోలీస్ స్టేషన్లో అరెస్ట్ కు భయపడకుండా 24 సంవత్సరాలు ఉద్యమంలో కీలకపాత్ర వహించి గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎదిగిన వ్యక్తి మాదిగ జాతి బాగుకోసం ఎన్ని సమస్యలు వచ్చినా పట్టించుకోకుండా జాతిని ముందుకు నడిపిన వ్యక్తి లింగంపల్లి శ్రీనివాస్ కు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతోత్సవాల సందర్భంగా భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన జయంతోత్సవాల సందర్భంగా దళిత రత్న అవార్డు ఇవ్వడం ఎంతో గర్వకరణం ఈ సందర్భంగా లింగంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వర్గీకరణ పోరాటంలో భాగస్వాములు అయినందుకు నా యొక్క ఉద్యమ నేపథ్యానికి దక్కిన అరుదైన ఈ దళిత రత్నఅవార్డు ను ఇచ్చినందుకు సంతోషం వ్యక్తం చేసారు. మందకృష్ణ మాదిగ కు జయంతోత్సవాల కమిటీ మరియు నాతో ఉద్యమ భాగస్వాములు ఉద్యమ సహచర్ల అందరికీ ధన్యవాదములు తెలిపారు.

# నూతన తహసీల్దార్ కి శుభాకాంక్షలు తెలిపిన రియల్ ఎస్టేట్ సంఘం నాయకులు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి కి నూతనంగా వచ్చిన తహసీల్దార్ వెంకటేశ్వర్లు ని నిన్న నేలకొండపల్లి రియల్ ఎస్టేట్ సంఘం మండల అధ్యక్షుడు తెల్లగొర్ల లింగస్వామి సభ్యులతో కలిసి శుభాకాంక్షలు తెలిపి ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యాలయ సిబ్బందికి సభ్యులకు వివిధ గ్రామాల నుండి వచ్చిన పెద్దలకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ భూ సమస్యలను భూభారతి ద్వారా తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కైలాస వెంకటేశ్వర్లు మోర మల్లయ్య మైస శంకర్ గుడిపాటి ముక్కంటి గోళ్ళ శ్రీనివాసరావు కట్టెకోల చిన్నికృష్ణ చింతలపాటి భాస్కరరావు పోన్నగాని రాంభాస్కర్ జిడుగు వెంకటనారాయణ ఎండి వాజిద్ షేక్ సైదులు షేక్ ఖాసిం సాహెబ్ గునగంటి రామ్మూర్తి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# దళిత రత్న అవార్డు లు అందుకున్న కప్పెర రమేష్, సదుల విఠల్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

డా బి.ఆర్. అంబేడ్కర్ జయంతి ఉత్సవము సందర్భంను పురస్కరించుకొని హైదరాబాద్ నడిబొడ్డున రవీంద్రభారతి లో తెలంగాణ రాష్ట్రం లో 14/04/2025 న రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్ గ్రామానికి చెందిన కప్పెర రమేష్ తెలంగాణ రాష్ట్ర బేడ బుడగ జంగాల హక్కుల దండు రాష్ట్ర కోశాధికారి మరియు సదుల విఠల్ ముత్తంగి రాష్ట్ర సహాయ కార్యదర్శి సంఘానికి చేసిన సేవల నుగుర్తించి దళిత రత్న అవార్డు ని మాన్య శ్రీ చింతల రాజలింగం ఆధ్వర్యంలో డా బి.ఆర్. అంబేడ్కర్, డా బాబు జగ్జీవన్ రామ్ ల జయంతి ఉత్సవాల కమిటి – 2025, తెలంగాణ రాష్ట్రం ఇటుక రాజు మాదిగ వర్కింగ్ చైర్మన్, జయంతి ఉత్సవాల కమిటి మరియు చెరుకు రాంచందర్ వర్కింగ్ చైర్మన్, జయంతి ఉత్సవాల కమిటి వారి చేతుల మీదుగా పూలమాల వేసి శాలువాతో సత్కరించి దళిత రత్న అవార్డుని ఇవ్వడం జరిగినది. ఇదే విధంగా పస్తం మాణిక్యం కి, నిదానకవి గోవింద్ లను కూడా పూలమాల శాలువాతో సత్కరించి దళిత రత్న అవార్డుని ఇవ్వడం జరిగినది. బి బి జె హెచ్ డి వ్యవస్థాపకులు ఎస్సీ 57 ఉపకులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మాన్య శ్రీ చింతల రాజలింగం ఆధ్వర్యంలో కడమంచి ఎల్లేష్ తెలంగాణ రాష్ట్ర బేడ బుడగ జంగాల హక్కుల దండు ప్రధాన కార్యదర్శి , సదుల మోహన్ , పస్తం రాములు, తూర్పాటి సాయి కిరణ్ , సదుల గణేష్ , తూర్పాటి హరీష్ ,డాబి. ఆర్. అంబేద్కర్ జన్మదిన వేడుకల్లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీతలు కమిటీ కీ మరియు సంఘం సభ్యుల కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# మా దళితుల జీవితంతం ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డి కి ఋణపడి ఉంటాము

## ఎస్సీ ఎ. బి. సి. డి. వర్గీకరణ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

## కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను ప్రకాష్

**అక్షిత ప్రతినిధి : నర్సంపేట**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ 14- 04- 2025 తేదీన జీవో ఇచ్చిన సందర్భంగ కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుల ఆధ్వర్యంలో నెక్కొండ పట్టణం లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కృతజ్ఞత సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి దళిత నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను ప్రకాష్, మాట్లాడుతు, తెలంగాణ రాష్ట్రంలో దళిత జనాభా దామాషా ప్రకారం ఎక్కువ సంఖ్యలో ఉన్న మాదిగల అభ్యర్థన మేరకు ఎస్సీ ఎ.బి.సి.డి వర్గీకరణ చేపట్టి మాదిగ జాతికి మరియు ఉప కులాలకు న్యాయం చేసిన సందర్భంగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. గత ముప్పై ఏండ్లుగ ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగ అనేక ఉద్యమాలు పోరాటాలు, బలిదానాలు చేస్తు గత ప్రభుత్వాలపై ఎంత్త ఒత్తిడి తెచ్చిన ఎలాంటి ఫలితం లేకుండ పోయింది. దళిత బిడ్డలు ప్రాణత్యాగాలు చేసుకున్న కాలంలో గత ప్రభుత్వాలు ప్రత్యేకంగ చూస్తు నిమ్మకు నిరెత్తిన విధంగ, బెల్లం కొట్టిన రాయిల చూసిన దీనమైన ఘటనలు చాలా ఉన్నాయి.ఉమ్మడి రాష్ట్లలో మరియు తెలంగాణ రాష్ట్రాలో మునుపున్న



పార్టీలు, ప్రభుత్వాలు చేపట్టడం కోసం దళిత బిడ్డలను మాయమాటలతో, ఎన్నో వాగ్దానాలతో మసిపూసి మారేడుకాయలను చేసి మా అతివిలువైన ఓట్లను దండుకుని గద్దెనెక్కి అనంతరం దళితులకు మొండిచేయి చూపించి నట్టేట ముంచి నరకం చూపించారు. ఇక నైన మా బ్రతుకులు మారుతాయని ఎన్నో ఏండ్లుగ కలలుకంటు మా తరం జీవితాలలో, రాబోయే తరాల జీవితాల్లో ఆర్థిక రంగంలో, రాజకీయ రంగంలో, విద్యా రంగంలో, వ్యాపార రంగంలో, ఉద్యోగ రంగంలలో పురోగతి సాధించి మా జీవితాలలో వెలుగులు నిండుతాయని, ఆత్మ గౌరవంతో బ్రతుకుతామని ఆశలెన్ని పెట్టుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 16 నెలలోనే దళితులు 30 ఏండ్లుగ చేస్తున్న పోరాటాన్ని వారి నిస్వార్థపర త్యాగాలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యుద్ధప్రాతిపాదికన ఎస్సీ వర్గీకరణ చేపట్టి దళితులకు వంద శాతం న్యాయం చేశారు. ఎస్సీ వర్గీకరణ చేసిన శు భ సందర్భంగ దళితులు జీవితంతం ముఖ్యమంత్రికి ఋణపడి ఉంటాము అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎం. పి. టి. సి. ఈదునూరి ప్రభాకర్, మాజి వార్డ్ సభ్యులు ఈదునూరి దిలీప్, మాజి ఎం.పి.టి.సి. మచ్చ వీరన్న, కాంగ్రెస్ పార్టీ బి.సి. నాయకులు కృష్ణంరాజు, మండల నాయకులు ఇటుకాల సంజీవయ్య, ఈదునూరి రమేష్, ప్రవీణ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహణ కల్పించాలి

**వరంగల్, అక్షిత బ్యూరో**

వరంగల్ జిల్లా కలెక్టరేట్లో మంగళవారం నిర్వహించిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం పై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యా రాణిలు పాల్గొని భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత తాసిల్దార్లను ఆదేశించారు.ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా హైదరాబాద్ శిల్పకళా వేదిక నందుభూభారతి పోర్టల్ నురాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ల తో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో భూభారతి



చట్టం అమలు తీరు పై దిశ నిర్దేశాలని అమలుచేసే తీరును జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు వివిధ మండలాల తాసిల్దార్లతో సమీక్ష నిర్వహించి ఏప్రిల్ 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పనతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం హెల్ప్ లైన్ నంబర్ 04029313999 ఏర్పాటు చేసి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు అందచేయాలని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ సమస్యలపై సమగ్రమైన నోట్స్ తయారు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి నర్సంపేట ఉమారాణి సంబంధిత మండలాల తాసిల్దారులు కలెక్టరేట్ సూపర్డెంట్లు పాల్గొన్నారు.

# మే 20 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## టీయుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ ఎల్ పద్మ పిలుపు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

కేంద్రంలో ఉన్న మోడీ బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని టి యు సిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ ఎల్ పద్మ పిలుపునిచ్చారు.నిన్న వైరాలో జరిగిన ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా ప్రథమ మహాసభలో ఎస్ ఎల్ పద్మ పలు తీర్మానాలను ప్రవేశ పెట్టామని మహాసభ ఏకగ్రీవంగా అమోదించిందని మంగళవారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రధాని మోడీ ప్రభుత్వం ఆదానీ అంబానీలకు ప్రభుత్వ పరిశ్రమలను అప్పనంగా కట్టబెడుతుందని ఆమె విమర్శించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ పేరుతోటి కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గాలకు కట్టపెట్టడం వల్ల కార్మికులను ఉద్యోగాల నుండి బలవంతంగా తొలగిస్తున్నారని ఫలితంగా వారు నిరాశ్రయులవుతున్నారని కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ గ్రామపంచాయతీ కార్మికులకు ఆశ అంగన్వాడి వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని మహాసభ తీర్మానాన్ని ఆమోదించింది. హ మాలి కార్మికులకు మోటారు ఆటోవర్కర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని పని భద్రతను కల్పించాలని మహాసభ తీర్మానించింది. సింగరేణి కోల్ మైన్స్ లలో పనిచేస్తున్న కార్మికులకు కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని పని భద్రత కల్పించాలని పెరుగుతున్న ధరలు కనుగుణంగా జీతాలు పెంచాలని మహాసభ తీర్మానం ఆమోదించింది. ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని ఈఎస్ఐ పిఎఫ్ ఇవ్వాలని వారిని పెర్మనెంట్ చేయాలని మహాసభ తీర్మానాన్ని ఆమోదించింది. మహాసభ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నది.టీయుసిఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఏ వెంకన్న ఉపాధ్యక్షులుగా సివై పుల్లయ్య కే శ్రీనివాసు ఎలదండి బాబు ప్రధాన కార్యదర్శిగా జి రామయ్య సహాయ కార్యదర్శిలుగా ఆవుల అశోక్ డి శ్రీనివాసరావు పి రామదాసు కోశాధికారిగా శరత్ కార్యవర్గ సభ్యులుగా లాల్ మియా కంకణాల శ్రీనివాస్ పుల్లారావు గోసు పుల్లయ్య పేరబోయిన వెంకన్న ములకలపల్లి లక్ష్మీనారాయణ ధరావత్ సక్రు తదితరులను ఎన్నుకున్నారు.



# ఘనంగా సమాజ సేవకుడు పల్లా కిరణ్ పుట్టినరోజు వేడుకలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున జన్మించిన ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ పుట్టినరోజు వేడుకలను అభిమానులు నిన్న ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు.పల్లా కిరణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని అన్ని వర్గాలలో ఉన్న ఆయన అభిమానులు మరీ ముఖ్యంగా యువత మహిళలు చిన్నారులు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నిర్వహించారు.అంతకుముందు పల్లా కిరణ్ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలియజేశారు.జన్మదినం ఘనంగా నిర్వహించిన తన అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిలకబత్తిని కనకయ్య కందులు ఉపేందర్ పెద్ద ఎత్తున పల్లా కిరణ్ అభిమానులు పాల్గొన్నారు.



# ప్రజలకు చెరుకు రసం పంపిణి చేసిన గణేష్ ముదిరాజ్

**మియాపూర్ అక్షిత ప్రతినిధి..**



ఎండలో అల్లాడుతున్న ప్రజలుకు చల్లధనం కోసం మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మియాపూర్ బస్టాండ్ వద్ద ఉచిత చెరుకు రసం కేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు చెరుకు రసం పంపిణి చేశారు. ప్రజలకు ఎండవేడిమి నుండి ఉపషమనం లభించడం కోసం మంగళవారం రోజు మియాపూర్ డివిజన్ కు చెందిన నాయకులతో కలిసి చెరుకు రసం పంపిణీ చేస్తున్నట్లు,. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు ఆలోచిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని గణేష్ ముదిరాజ్ తెలిపాడు. ప్రతి ఒక్కరి గురించి ఆలోచించే స్ఫూర్తి తో ప్రతీ సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు, ఇక ముందు ముందు కూడా మరిన్ని కార్యక్రమాలు చెపడుతామన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా సమాజ సేవ చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఎండలో అల్లాడుతున్న బాటసారులకు చల్లటి చెరుకు రసం ఆరోగ్యానికి ఎంతో మంచిదనీ, ప్రజలముఖాల్లో చిరునవ్వును చూద్దాం. ఇదే నిజమైన "మానవ సేవ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ ముదిరాజ్ శివారెడ్డి, జే. శ్రీను, రాము, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇమ్యునైషన్‌పై వైద్య సిబ్బందికి శిక్షణ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మంగళవారం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమవేష హాల్ లో డీ,ఎం,హెచ్,ఓ డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన వైద్యాధికారులకు, ఫార్మసిస్టులకు, సూపర్వైజర్,సంబధిత సిబ్బందికి స్పెషల్ ఇమ్యునైజేషన్ డ్రైవ్ పై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు.
గర్భిణీ స్త్రీలకు చిన్నపిల్లలకి ఇచ్చే వ్యాధి నిరోధిక టీకాల గురించి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం విజయవంతము చేసిన ప్పుడే మాతా శిశు ఆరోగ్య రక్షణ ఉంటుందని తెలిపినారు.రొటీన్ ఇమ్యునైజేషన్ లో టీకాలు తీసుకోకుండా మిస్సయిన చిల్డ్రన్స్ గుర్తించి వారికి టీకాలు ఇవ్వడం జరుగుతుందనిదానికోసమని ఒక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సిబ్బందినీ ఆదేశించారు. ప్రతి అర్హత కలిగిన శిష్యులకు, గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని కోరినారు. ప్రత్యేక స్పెషల్ ఇమ్యునైజేషన్ క్యాంపెయిన్ డ్రైవ్ మూడు రౌండ్లలో జరుగుతుంది మొదటి రౌండు ఏప్రిల్ లో 21 నుండి 28 వరకు రెండవ రౌండ్ మే 21 నుండి 28 వరకు మూడవ రౌండ్ జూన్ నెలలో 23 నుండి 30 వరకు వాక్సినేషన్ జరుగుతుంది తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రకాష్, నారాయణ,డాక్టర్ అర్చన, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సూపర్వైజర్లు, ఫార్మసిస్టులు పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.





# నేలరాలిన ఉద్యమ కెరటం,ఆర్మూర్ కెసిఆర్,

## - కుంట గంగ మోహన్ రెడ్డి, ఇక లేరు.

**అక్షిత ప్రతినిధి ఆర్మూర్:**



ఆర్మూర్, తెలంగాణ రాష్ట్రం ఉద్యమ ప్రక్రియలో ఆయన ఒక కీలకమైన వ్యక్తి తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న తరుణంలో ఆయన ఒక దిక్సూచి. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తో కలిసి ఉద్యమంలో పనిచేసిన వ్యక్తి నిజామాబాద్ జిల్లా అంతట ఆ వ్యక్తి తెలియని వారంటూ లేరు. తెలంగాణ రాష్ట్రం కోసం అంబాసిడర్ కారుకు పూర్తిగా గులాబీ రంగు వేసి తెలంగాణ ఉద్యమంలో గ్రామ గ్రామానికి ఆ కారు లో ప్రచారం చేశారు. ఆర్మూర్ ప్రాంత ప్రజలకు ఆయన ఒక సుపరిచితుడు ఆయనంటే అందరికీ అభిమానం ఆయన డ్రెస్ కోడ్ చూస్తే ఒక ప్రజా ప్రతినిధి మినిస్టర్ లెవల్లో ఆయన డ్రెస్ కోడ్ ఉండేది, ప్రతి ఒక్కరితో మర్యాదతో కలిసిమెలిసి ఉండేవారు.చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో కలుపుగోలుగా ఉండే ఆయన ఇక లేరు అనే సంఘటనను ఆర్మూర్ ప్రాంత ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఆయన రాష్ట్రం కోసం చేసిన త్యాగం మర్చిపోలేనిది అకాల మరణంతో ఆర్మూర్ ప్రాంతమంతా షోకాప్త హృదయాలతో నిండిపోయింది ఎలాంటి ఆర్థిక వనరులను కూడబెట్టుకోకుండానే ఆయన జీవితం అర్ధాంతరంగా ముగిసిపోయింది, కాలం ఎవరిని ఎప్పుడు కాటేస్తుందో తెలియని జీవితం దహన సంస్కరణ కార్యక్రమంలో గోవింద్ పెట్ ఆనంద్ రెడ్డి, కోటపాటి నరసింహనాయుడు, తెలంగాణ ఉద్యమకారుడు మిట్టపల్లి గంగారెడ్డి, అంకాపూర్ నడికుడ భూమారెడ్డి,అల్లూరు గంగారెడ్డి, వన్నెల దేవి సంతోష్, నాయకులు పాల్గొన్నారు.

# బొమ్మన ఆంజనేయులు కుటుంబాన్ని పరామర్శించిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బీడీ కాలనీకి చెందిన... బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొమ్మెన ఆంజనేయులు గౌడ్... తండ్రి బొమ్మెన గణపతి గౌడ్... ఇటీవలే మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి... వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా మాజీ రైతుబంధు అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, సీనియర్ నాయకులు పందిపెల్లి సిద్దిరాంరెడ్డి, ఎండి అజీమ్, బొడిగం గోవర్ధన్ రెడ్డి, కక్కెర్ల విజయ్, కుకుడాల పుల్లయ్య, తప్పెట్ల వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గుగ్గిళ్ళ దివ్యమూర్తికి మోటాపురంలో ఘనంగా సన్మానం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మోటాపురం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శాలువాతో ఘనంగా సన్మానం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ దివ్యమూర్తి చక్కటి ప్రసంగం చేశారు. విద్యతోనే దేశ ఎల్లలు దాటవచ్చని డాక్టర్ దివ్య మూర్తి తెలియజేశారు. విద్యను పదిలంగా పట్టుకుంటే ఎంత గొప్పస్థానాన్ని అయినా అధిరోహించవచ్చని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 98 చోట్ల సన్మానం జరిగిందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ బెల్లం లక్ష్మి బూర సైదారావు గౌడ్ బూర స్వరూప గౌడ్ పసుమర్తి గురునాథం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హరిజనవాడలో ఇంటి ఇంటికి "బడిబాట" ప్రచారం

**కోదాడ అక్షిత ప్రతినిధి**

మంగళ వారం కోదాడ పట్టణంలో పీఎం శ్రీ జడ్పీ బాయ్స్ హై స్కూల్ బడిబాట కార్యక్రమాన్ని పట్టణంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాల యందు నిర్వహించినారు. కోదాడ మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడినారు .ప్రభుత్వ బడిలో కల్పిస్తున్న సౌకర్యాలు ఉచిత పుస్తకాలు, ఉచితంగా నోట్ బుక్స్, రెండు జతల దుస్తులు, మధ్యాహ్నం పూట భోజనం, ఉదయం పూట పలహారం రాగి జావ గురించి వివరించినారు. హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను కలిసి 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను తమ హైస్కూల్లో చేర్పించాలని కోరారు. హరిజనవాడలో ఇంటి ఇంటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి, తమ పాఠశాలలో సైన్స్ ల్యాబ్, లైబ్రరీ విశాలమైనతరగతి గదులు, క్రీడామైదానం, స్వచ్ఛమైన తాగునీరు సౌకర్యం, అర్హత అనుభవం అంకితభావం గల ఉపాధ్యాయుల చేత డిజిటల్, ఏఐ కృత్రిమ మేధా సంపత్తి అనుసంధానంతో బోధన జరుగుతున్నదని, తెలుగు, ఇంగ్లీష్ మీడియం లో ప్రవేశాలు జరుగుతున్నాయని తెలియజేసినారు. ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. సర్కారు బడి పిలుస్తోంది.. రా... కదలిరా.. పాఠశాలలో ఉన్న సౌకర్యాలు కల్పిస్తున్న మౌలిక వసతులు గురించి తెలియజేస్తూ ప్లెక్సీ, కరపత్రం తో ఉపాధ్యాయులు 2025 -26 విద్యా సంవత్సరం బడిలో పిల్లలను చేర్పించడం గురించి ముందస్తుగానే ప్రచారం మొదలుపెట్టి అడ్మిషన్లు పెంచడంపై దృష్టి పెట్టినారు. బడిబాట కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిగురుపాటి శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు, ఎల్ .దేవరాజు, ఎస్ కె. కాజా మియా, కె .రామకృష్ణ, వేణు బడుగుల సైదులు, ఈ. శ్రీలత, టి .సైదిరెడ్డి, వై. సైదులు విద్యార్థులు పాల్గొన్నారు.




# నకిలీ విత్తనాలు సమన్వయంతో అరికడుదాం

## కలెక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

నకిలీ విత్తనాలను అధికారుల సమన్వయంతో అరికడుతామని, రైతులు నష్టపోకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం వరంగల్ నగరం శివనగర్ లోని శ్రీ సాయి కన్వెన్షన్ హల్ లో విత్తనాలు, ఎరువుల, క్రిమిసంహారక మందుల కంపెనీ ప్రతినిధులు, డీలర్లతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, జిల్లా వ్యవసాయాదికారి అనురాధ లతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగుల మందు అమ్మితే సహించేది లేదన్నారు. పీడీయాక్టు నమోదుతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, పురుగుల మందు అమ్మకుండా వ్యవసాయాధికారులు నిత్యం పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని చెప్పారు. ప్రతి షాపు ముందు ఎరువులు, విత్తనాల ధరల పట్టిక వివరాలను ఉంచాలన్నారు. డీలర్ షాపు లైసెన్సు వివరాలను ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విత్తనాలు, ఎరువులను విక్రయించాలన్నారు. నకిలీ విత్తనాలు రవాణా, విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ విత్తన కార్పొరేషన్ చర్యలు చేపడుతామని, విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను విక్రయించాలని చెప్పారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రశీదును తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయాల వల్ల రైతులు నష్టపోయినట్లయితే డీలర్లు, సంబంధిత కంపెనీ యజమానులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విత్తనాలు, ఎరువుల



నిలువల వివరాలను రోజు వారిగా రిజిస్టర్‌లో పొందుపర్చాలన్నారు. రైతులు విత్తనాలు ఖాళీ సంచులను పంట కాలం పూర్తయే వరకు భద్ర పర్చుకోవాలని, ఒక వేళ రైతు నష్టపోయినట్లయితే ఆయా కంపెనీ నుంచి నష్ట పరిహారం పొందేందకు అవకాశం ఉంటుందని తెలిపారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖలు, పోలీసు, టాస్క్‌ఫోర్స్ అధికారులు సమన్వయంతో జిల్లాలో నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలను అరికట్టాలని తెలిపారు. డిసిపి అంకిత్ కుమార్ మాట్లాడుతూ నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగుల మందులు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. సరియైన ప్యాకింగ్ లేకుండా రకరకాల పేర్లతో ఉన్న విత్తనాలు రైతులు కొనొద్దని సూచించారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారి సమాచారం తమకు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎరువుల, విత్తనాల డీలర్ల అధ్యక్షులు నాగుర్ల వెంకన్న, ఏసీపీ కిరణ్ కుమార్, తిరుపతి వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు, వ్యవసాయా ఆధికారులు, ఏఈవోలు, డీలర్లు, ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ గుడి పనులు ప్రారంభించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని రాగన్న గూడెం గ్రామంలో స్థానిక నాయకులు పోచమ్మ గుడి మరమ్మత్తులు చేయించాలని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డిని విన్నవించుకోగా మంగళవారం గ్రామ పోచమ్మ తల్లి గుడిని సందర్శించి మరమ్మత్తులు చేయిస్తానని హామీ ఇచ్చి తక్షణమే పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగారెడ్డి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్ గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, యాదవ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, గబ్బెట యాకయ్య, ఎల్ల స్వామి, సతీష్, స్థానిక నాయకులు మాజీ ఎంపీటీసీ కంది ప్రభాకర్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గర్భవతులకు శ్రీమంతం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 15 అక్షిత ప్రతినిధి :**

దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో గల వేములపల్లి మండలం హై స్కూల్ లో పోషణ పక్షం కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ పిఓ ఎన్.చంద్రకళ కోరారు. మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పోషణ పక్షం కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కిశోర బాలికలకు, గర్భిణి, బాలింతలకు, తీసుకోవలసిన పోషకాహారం, ఆరోగ్యం బాలల హక్కులు బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు వారికి వివరించారు. ప్రతిరోజు భోజనంలో సమతుల ఆహారం ఉండేలా చూసుకోవాలని చిరుధాన్యాలు, పప్పులు, పాలు, గుడ్లు, ఆకుకూరలు, మునగకాయలు, పల్లీలు, బెల్లము, నువ్వులు, ఎండు ఖర్జూర మొదలైన ఆహారాలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. పాపకు అన్నప్రాసన అక్షరాభ్యాసం, గర్భవతులకు శ్రీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో సిడిపిఓ ఎన్.చంద్రకళ,ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం,హెల్త్ సూపర్వైజర్ శాంతా, ఏపీఎం నిజాముద్దీన్, అంగన్వాడి సూపర్వైజర్ పరిమి రజిని, జే.నాగమణి హెల్త్ సిస్టర్స్ శైలజ, కవిత, ఆశా వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, పిల్లలు, బాలబాలికలు పాల్గొన్నారు.

